# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 13 డిసెంబర్ 2023 : పేజీలు 13


## ఖాజీపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీచేసిన డీఐజీ



**కడప మేజన్ న్యూస్:** ఖాజీపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిత తనిఖీ చేసిన కర్నూలు రేంజ్ డీఐజీ సెంథిల్ కుమార్ స్టేషన్‌లో రికార్డులు, పరిస రాల పరిశీలన చేశారు. కేసులు, సిబ్బంది వివరాలు ఆయన అడిగి తెలుసుకు న్నారు. పోలీస్ స్టేషన్లు అప్ గ్రేడ్ నేపథ్యంలో ఖాజీపేట పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన డీఐజీ సెంథిల్ కుమార్ వెంట కడప ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పాల్గొన్నారు.

## పేద వారిని లక్షాధికారులుగా చేసిన జగనన్న: మంత్రి పెద్దిరెడ్డి



**పీలేరు మేజర్ న్యూస్:** జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇంతవరకు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరిని లక్షాధికారులను చేశారని ప్రతి కార్డుదారుడు రెండు లక్షల రూపాయల నుండి 15 లక్షల రూపాయల వరకు లబ్ధి పొందాలని పుంగునూరు శాసనసభ్యులు మంత్రి డాక్టర్ద్ పెద్దిరెడ్డి రెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.

మిగతా 2లో

## అసైన్మెంట్ భూముల ఈకేవైసి వేగంగా పూర్తి చేయాలి

- 13 లోగా ఈఆర్ఓ లాగిన్ లో ఫారం7 జనరేట్ కావాలి
- 20వ తేది లోగా వాటిని తప్పనిసరిగా పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** ముసాయిదా ఓటర్ జాబితా సవరణకు సంబంధించి ఈ నెల 13లోగా ఈఆర్ఓ లాగిన్‌లో ఫారం7 జనరేట్ కావాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ నియోజకవర్గ ఎలక్ట్రోరోల్ ఎన్రోల్మెంట్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నుండి ముసాయిదా ఓటరు జాబితా సవరణ, రెవిన్యూ అంశాలపై ఆర్డీఓలు, నియోజకవర్గ ఈఆర్వోలు, తాసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నియోజకవర్గ ఈఆర్వోలు ముసాయిదా ఓటరు జాబితాలో పిఎస్సి, డిఎస్సి అంశం పరిష్కారంలో భాగంగా నేటి సాయంత్రంలోగా షెడ్యూల్ చేసి రేపటికల్లా ఫారం7 జనరేట్ చేయాలన్నారు. డిసెంబర్ 20వ తేదీనాటికి ఫారం7 దరఖాస్తులను తప్పనిసరిగా పరిష్కరించాలని చెప్పారు. ఇందులో ఫార్మాట్ ఏ మరియు చెక్‌లిస్టులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో ఇంకను 26 వేలదరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాల్సి ఉందని నిర్ణీత సమయంలోగా వాటిని పరిశీలన పూర్తి చేసి పరిష్కరించా లన్నారు. డిసెంబర్ 9వ తేదీ నాటికి ఏ పోలింగ్ స్టేషన్లో ఎన్ని దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయో వాటి జాబితా తీసుకొని ప్రత్యేక శ్రద్ధతో పరిష్కార చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఓటర్ జాబితాకు సంబంధించి పిపిఎస్సి, డిఎస్సి ఆన్లైన్ నమోదు అంశంలో ఏదైనా సమస్య ఉంటేవాట్సప్ ద్వారా తమ దృష్టికి తీసుకురావా లన్నారు. ఏడు రోజుల కంటే పైబడిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. 18-19 సంవత్సరాల ఓటర్ల నమోదులో రాజంపేట, తంబళ్లపల్లి, మదనపల్లిలలో ప్రగతి బాగుందని మిగిలినచోట

మిగతా 2లో

## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ

- టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప టిడిపి ఇన్చార్జ్ మాధవి రెడ్డి



**కడప బ్యూరో, మేజర్ న్యూస్:** టిడిపి పోలీస్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప టిడిపి ఇన్చార్జ్ మాధవి రెడ్డికు మంగళ హారతులతో స్వాగతం పలికిన 21వ డివిజన్ ప్రజలు ఆదరించారు .బాబు షూరిటీ భవిష్యత్తు కు గ్యారంటీ అనే కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి, చంద్రబాబు నాయుడు ఆవశ్యకతను ప్రజలకు వివరించిన టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప టిడిపి ఇన్చార్జ్ మాధవి రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి కొడుకు జగన్మోహన్ రెడ్డి అని ఒకఛాన్స్ ఇచ్చి ప్రజలు దగాపడ్డారని, మోసపోయారని ప్రజలు తెలుపుతురన్నారు. వైస్సార్సీపి పార్టీ నుంచి బయటకు వచ్చి చాలా రాజీనామాలు బయటకు వచ్చే పరిస్థితి వచ్చేసింద న్నారు. వైసిపి పార్టీ మునిగిపోయే నావా లాటిందని తెలిపారు.తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏవిధమైన ఆవేదనలకు గురి కా లేదని తెలిపారు. వైసీపీ పార్టీ నాయకులు ఎక్కువ గాంభిరంగా హడావిడి చేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీ నాయకులకు ప్రజాస్వామ్యం ఏంది,

మిగతా 2లో

## అసైన్మెంట్ ద్వారా భూ పంపిణీ నిర్వహించిన ఎమ్మెల్యే

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆంధ్ర రాష్ట్రం జారీ చేసిన 35/23 చట్టమును అనుసరించి, గ్రామ రెవెన్యూ రికార్డులు ద్వారా ఆసైన్మెంట్ చేసిన భూమిని అన్యక్రాంతం చేసే హక్కు తో పాటు సంపూర్ణ భూమి హక్కులు కల్పించి అసైన్డ్ భూములు క్రమబద్ధీకరణ చేసి, డీకేటి భూములను శాశ్వత హక్కు పత్రాలును కల్పిస్తూ తాజాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాలకు సంబంధించి అసైన్డ్ భూములు 8583 ఎకరాలకు గాను,

మిగతా 2లో






# రైతాంగ సమస్యలను పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



**బద్వేలు మేజర్ న్యూస్:** ఇటీవల కురిసిన అకాల వర్షం కారణంగా బద్వేలు నియోజకవర్గం లో ప్రధానంగా వరి,పత్తి, మొక్కజొన్న లాంటి పంటలు నష్టపోయారని ఆ రైతులకు బాసటగా నిలవడానికి సిపిఐ రాష్ట్ర సమితి ఈనెల 14వ తేదీన అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని ఆ కార్యక్రమానికి మద్దతుగా అన్ని ప్రజాసంఘాలను రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టడానికి మంగళవారం సిపిఐ కార్యాలయం జే.వి.భవనం నందు ఏరియా సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ ఇప్పటికే వరుస కరువులతో అల్లాడిపోతున్న ఈ ప్రాంత రైతాంగం పైన మూలిగే నక్కపై తాటికాయ పడ్డచందంగా మీ చౌంగు తుఫాను కారణంగా బద్వేల్ నియోజకవర్గం లోని పలు మండలాలలో వరి పత్తి మిరప మొక్కజొన్న లాంటి పంటలు దెబ్బతిన్నాయని ప్రధానంగా వరి కోసుకొని ఇంట్లో వేసుకుందాములే అనుకున్న రైతుకు కన్నీరే మిగిలిందని ఈ వర్షం కారణంగా ఆ పంట చెడిపోయి కనీసం తినడానికి కూడా పనికరాకుండా పోయాయని అలాంటి గింజలను ప్రభుత్వం వారే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం సొంత జిల్లాలోని ఏ ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించలేదని తక్షణమే కడప జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలని లేకుంటే రాబోవు ఎన్నికలలో రైతు తిరుగుబాటు చేస్తారని అందుకే ప్రభుత్వంలో చలనం తీసుకురావడానికి ఈనెల 14వ తేదీన కడప కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తు రైతాంగం పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జి.వి.ఎల్ నరసింహ నాగేష్ డిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు పెంచలయ్య చేతి వృత్తిదారుల సమాఖ్య బద్వేల్ ఏరియా కార్యదర్శి ఉట్ల సంజీవ రాయుడు, డి హెచ్ పి ఎస్ పట్టణ అధ్యక్షులు రమణ రైతు సంఘం నాయకులు సుబ్బారెడ్డి,గిరిజన సంఘం నాయకులు నాగసుబ్బయ్య ముదిరాజ్ సంఘం నాయకులు రమణయ్య పూసల వృత్తుల సంఘం నాయకులు చిన్న నరసింహులు,నడిపి నరసింహులు పాల్గొన్నారు.

# లోయిడ్ కంపెనీ ఏసీ నుంచి మంటలు

**- తప్పిన ప్రాణాపాయం**

**- పిర్యాదు చేసినా పట్టించుకోని ఏసీ లోయిడ్ కంపెనీ ప్రతినిధులు**



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** పట్టణంలోని కడప రోడ్డులోని సాయిబాబా గుడి సమీపంలోని తుంగా వెంకటరామిరెడ్డి ఇంట్లో ఏసీ నుంచి మంటలు వ్యాపించి పెను ప్రమాదం తప్పింది. మధ్యాహ్నం సమయంలో జరగడం వల్ల కుటుంబ సభ్యులు అందరు ప్రమాదన్ని గుర్తిచమని , నీటితో మంటలను అర్పే ప్రయత్నం చేశామని, అప్పటికే పూర్తిగా కాలిపోయిన ఏసీ, ఇల్లు మొత్తం పొగలు వ్యాపించాయాని,క్షేమంగా బయటపడ్డమన్నారు. అదే ప్రమాదం రాత్రి నిద్రిస్తున్న సమయంలో జరిగి ఉంటే ఆస్థి, ప్రాణనష్టం జరిగే అవకాశం ఉండేదంటూ కుటుంబ సభ్యుల ఆగ్రహం వ్యక్తంచేశారు.పొరపాటున ప్రాణనష్టం జరిగింటే ఎవరు సమాధానం చెబుతారంటు ఏసీ కాపెనీ వారిని ప్రశ్నిస్తున్నారు. నాసిరకపు ఏసీలు తయారు చేస్తున్న ల్లోయాడ్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న కుటుంబ సభ్యులు. వేశవికాలం పూర్తి స్థాయిలో ఉపయోగించే ఏసీ, శీతకాలంలో అప్పుడపుడు ఉపయోగిస్తేనే యిలా జరిగిందంటే, నాసిరకం అయివుంటుందనే ప్రజల నుండి వార్తలు వినపడుతున్నాయి.

# ఎంపీ చొరవతో కంప్యూటర్లు ఫర్నిచర్ అందజేత



**వేముల మేజర్ న్యూస్:** కడప జిల్లా ఎంపి వైయస్ అవినాష్ రెడ్డి చొరవతో మబ్బుచింతల పల్లి గ్రామ సచివాలయానికి 8 లక్షల రూపాయల విలువ చేసే కంప్యూటర్లు మరియు ఫర్నిచర్ అందజేయడం జరిగిందని సచివాలయ సిబ్బంది పేర్కొన్నారు. వివరాలకు వెళితే గత సెప్టెంబర్ ప్రజాదర్బార్‌లో మబ్బుచింతల పల్లి నాయకులూ శివశంకర్ రెడ్డి కోరగానే ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి సానుకూలంగా స్పందించి ప్రత్యేక చొరవతో యుసిఐఎల్ వారితో మాట్లాడడం జరిగింది. తర్వాత సుమారు 8 లక్షల రూపాయల విలువచేసే కంప్యూటర్లు బయోమెట్రిక్ పరికరాలు ఫర్నిచర్ అందించడం జరిగింది. హర్షం వ్యక్తంచేసిన సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మరియు గ్రామా ప్రజలు పాల్గొన్నారు

# అయ్యప్పల కోసం ప్రత్యేక రైలు

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట రైల్వే స్టేషన్ లో శబరిమలై వెళ్ళు భక్తులకు యువ నేత రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి మరియు కడప పార్లమెంట్ సభ్యులు వై.యస్ అవినాష్ రెడ్డి కృషితో వైఎస్ఆర్ ఉభయ జిల్లాలో రైల్వే శాఖ తొలిసారిగా అయ్యప్పల కోసం ప్రత్యేక రైలును ఏర్పాటుచేయడం జరిగింది అందులో భాగంగా మంగళవారం రాజంపేట రైల్వేస్టేషన్ యందు శబరిమలై భక్తులకు పండ్లు,ఫలాలు అందించిన లిఉమ్మడి కడప జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి లి మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి,రాజంపేట మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చోప్ప యల్లారెడ్డి దక్షిణ మధ్య రైల్వే బోర్డ్ సలహాదారుడు భరత్ కుమార్ రెడ్డి పార్టీ నాయకులు దండు గోపి, అరిగెల సౌమిత్రి,రెడ్డి మాసి రమేష్ నాయుడు,గీతాల నరసింహారెడ్డి,టైగర్ హుసేన్,బొజ్జ పెంచలయ్య,తదితరులు పాల్గొన్నారు

# పేద వారిని లక్షాధికారులుగా చేసిన జగనన్న : మంత్రి పెద్దిరెడ్డి

**(మొదటి పేజీ తరువాయి)**నియోజకవర్గంలోని సదుం మండలంలో మంగళవారం 31 గ్రామాలలో 4 కోట్ల రూపాయలతో 19 ఆర్వో ప్లాంట్లను,4 వెల్నెస్ సెంటర్లను, 3 రైతు భరోసా కేంద్రాలను, 3 సచివాలయాలను,2 రెండు అంగన్వాడీ భవనాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నిరుపేదకు ఇంటి పట్టాలతో పాటు నిధులు కూడా మంజూరు చేశారని ఆయన ఇచ్చిన హామీలలో 98% నెరవేర్చారని మూడు నెలలకు మునుపు శాసనసభ్యులు వాలంటీర్లు నాయకులు ఇంటింటికి తిరిగి రెండు శాతం హామీలను పూర్తి చేశారని వైద్య కళాశాలలను మంజూరు చేశారని. గ్రామస్తులు మండల కార్యాలయాలకు వెళ్లకుండా వారి వారి గ్రామాలలోనే ఉంటూ అధికారులతో పనులు చేసుకోవడానికి గ్రామ సచివాలయాలను రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారని. ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి దేశంలో, ఏ రాష్ట్రంలో కూడా లేరని జనవరి ఒకటవ తేదీ నుండి పెన్షన్ 3000 రూపాయలు ఉదయం 6 గంటలకు వాలంటీర్లు మీ ఇంటి వద్దకే వచ్చి ఇస్తారని జగనన్న పై ఓటర్ల అభిమానం చాప కింద నీరులా ఉందని చిత్తూరు జిల్లాలో కుప్పం తో పాటు 14 నియోజకవర్గాలలో విజయం సాధిస్తామని రాష్ట్రంలో జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి, ఎంపీపీ ఎల్లయ్య, ఎంపీడీవో వరప్రసాద్, తాసిల్దార్ చంద్రశేఖర్ తో పాటు మండల స్థాయి అధికారులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భూ పంపిణీ నిర్వహించిన ఎమ్మెల్యే

**(మొదటి పేజీ తరువాయి)**3783 లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అసైన్మెంట్ భూమిని ఎవరు అమ్మకూడదు, కొనకూడదు అనే విషయాన్ని తెలిపారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, ఉప మండల అధ్యక్షుడు ధ్వజారెడ్డి, ఆర్డీవో రామకృష్ణారెడ్డి, జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ,ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి,చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బారామరాజు,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,సినియర్ నాయకులు ఎల్వి మోహన్, ప్రతాప్ రెడ్డి, దొంతిరెడ్డి రాజారెడ్డి, రమణారెడ్డి, చిట్వేల్ ఎంపీపీ చంద్ర, సర్పంచులు, రమణ,వినోద్, పెంచల్ రెడ్డి,శైలజ,మండలాల ఎమ్మార్వోలు రామ్మోహన్, చిట్వేల్ ఎంఆర్ఓ శిరీష పుల్లంపేట ఎమ్మార్వో నరసింహ కుమార్, పుల్లారెడ్డి, స్థానిక ఆర్ ఐ రాజశేఖర్ రెవెన్యూ సిబ్బంది, లబ్ధిదారులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**కూడా అర్హులైన యువ ఓటర్లందరూ తప్పనిసరిగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జంక్ క్యారెక్టర్ ఓట్లు, ఒకే ఇంటి నెంబర్ పై 10 కంటే ఎక్కువ ఉన్న ఓట్ల పరిశీలన, రాజకీయ పార్టీల నుంచి అందిన ఫిర్యాదుల పరిష్కారాన్ని వందశాతం పూర్తి చేయాల న్నారు. ఎంత పని ఒత్తిడి ఉన్నా ప్రతిరోజు రెండు గంటలు ఓటర్ జాబితా పై దృష్టి సారిస్తే తప్పులులేని ఓటర్ జాబితాను రూ పొందించగలుగుతామని ఈ విషయంలో నియోజకవర్గ ఈఆర్వోలు తాసిల్దార్లు బాధ్యత గా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. రెవిన్యూ అంశాలపై సమీక్ష.. జిల్లాలో పంపిణీ చేసిన అసైన్మెంట్ భూములకు సంబంధించి సదరు లబ్ధిదారుల ఈకేవైసీ వేగంగా పూర్తి చేయాలన్నారు. అలాగే అసైన్మెంట్ భూముల పునఃపరిశీలన రికార్డులను త్వరగా పరిష్కరించాలని చెప్పారు. ప్రభుత్వం నుంచి సర్క్యులర్ రాగానే కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఇనాం భూముల డిజిటల్ సిగ్నేచర్ అంశాన్ని పూర్తి చేయాలన్నారు. చుక్కల భూముల వివరాలను ఆర్డిఓ లకు పంపుతామని వాటన్నిటిని నిబంధనల మేరకు పరిశీలించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డీవోలు, నియోజకవర్గ ఈఆర్వోలు, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంగా అంగన్వాడీ కేంద్రాలు వద్ద నిరసనలు



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం లో మంగళవారం నుంచి అంగన్‌వాడీ కేంద్రాల వద్ద బంద్ నిర్వహించి నిరసనలు తెలుపుతున్నారు. అన్నమయ్య జిల్లా సిఐటియు అంగన్వాడి వరకు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని జిల్లా సిఐటియు అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ తెలియజేశారు. ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిర్వర్తించలేదని, అంగన్వాడీల కనీస సౌకర్యాలు ఈ ప్రభుత్వం తీర్చలేదని అన్నారు.

# ఇరు వర్గాల ఘర్షణ పోలీసులకు ఫిర్యాదు

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**ట్రాన్స్‌ఫార్మర్ విషయమై ఇరు వర్గాలు ఘర్షణ పడి పెద్దమండెం పోలీసులకు పరస్పర ఫిర్యాదులు చేసుకున్నారు. ఎస్ఐ రామాంజనేయులు కథనం మేరకు.. మండలంలో చింతమానోళ్లపల్లెకి చెందిన రైతు మహేష్ నాయుడు వర్గానికి ప్రభాకర్ నాయుడు వర్గానికి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు విషయమై గొడవ జరిగింది. ఈ గొడవలో ఇరువర్గాలు కర్రలతో పరస్పర దాడులుచేసుకుని గాయపడ్డారు. గాయపడ్డవారిని కుటుంబీకులు జిల్లా అస్పత్రికి తరలించారు





# బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ

**(మొదటి పేజీ తరువాయి)** ప్రజల పవర్ ఎంటో చూపించాలి. జగన్మోహన్ రెడ్డి నాలుగున్నర సంవత్సరాల పరిపాలన కాలంలో ఇసుక, దౌర్జన్యాలు, దోపిడీలు అంతా ప్రజలకు తెలుసు ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా తన ఆస్తులను పెంచుకున్నారు. అంజాద్ బాషా బంధువర్గం కడప ప్రజలకు మీద దౌర్జన్యాలకు పాల్పడుతున్నరన్నారు. రాబోయే ఎన్నికలకు ప్రజలు వైస్సార్సీపి పార్టీకీ తగినబుద్ధి చెప్పడానికి ఎదురుచూస్తున్నారు.

# కార్తీకమాస అమావాస్య నాడు అగస్త్యేశ్వరునికి భస్మార్చన

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** స్థానిక పట్టణ నడిబొడ్డున వెలసిన అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం కార్తీకమాస అమావాస్య సందర్భంగా అగస్త్యేశ్వరస్వామికి విశేష పూజాకార్యక్రమాలను నిర్వహించారు. వేకువజామున అగస్త్యేశ్వరస్వామికి రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మవారికి కుంకుమర్చానలుచేసి ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం స్వామివారికి ఉజ్జయిని మహాకాళేశ్వరుని చేసేవిధంగా భస్మహారతి ఇచ్చారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవారిని దర్శించి భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందచేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, ఈఓ శంకం బాలాజి, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది. భక్తులు పాల్గొన్నారు.



## చౌడేశ్వరి అమ్మవారికి గొడుగుల, జ్యోతుల ముగింపు ఉత్సవం



**ప్రొద్దుటూరు, ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలో వసంతపేటలోని చౌడేశ్వరి దేవి ఆలయంలో చౌడేశ్వరిదేవి జ్యోతుల ముగింపు సందర్భంగా మంగళవారం గొడుగుల ఉత్సవాన్ని నిర్వహించారు. అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. సాయంత్రం అమ్మవారి ప్రతిమగల కలశాలను, గొడుగులను మంగళవాయిద్యాల సందడి, చౌడేశ్వరిదేవి నామస్మరణల మధ్య నృత్యం చేస్తూ పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలోతోగటవీరక్షత్రియసేవాసంఘం జిల్లా అధ్యక్షుడు బండారు సూర్య నారాయణ, సభ్యులు చౌడయ్య, తారకరామా, రవి, రామసుబ్బయ్య, పుల్లగూర సుబ్బయ్య, రమణ, సుబ్బరాయుడు, కేశవ, హరి తదితరులు పాల్గొన్నారు.

## యుసిఐయల్ అధ్వర్యంలో పర్నిచర్,కంప్యూటర్లు అందజేత

**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానిక తుమ్మలపల్లి వద్ద ఉన్నటువంటి యు సి ఐ యల్ ప్రాజెక్ట్ అధ్వర్యంలో సి యస్ ఆర్ నిధులతో మబ్బు చింతలపల్లి గ్రామ సచివాలయంకు ఆరులక్షల యాబైవేల రూపాయల తో ఫర్నిచర్‌కంప్యూటర్స్, ప్రింటర్స్,వాటర్ పూరఫైర్, కంప్యూటర్ టేబుల్స్, పరికరాలు ను మంగళవారం గ్రామ సచివాలయం సిబ్బంది కి అందజేశారు.ఈ కార్యక్రమం లో డిజియం సుమన్ సర్కార్, మైన్ ఏజెంట్ కిషోర్ భగత్, చీఫ్ మేనేజర్ సంజయ్ చటర్జీ ,అస్టెంట్ మేనేజర్ తారకేశ్వరావు,సి యస్ ఆర్ ఇన్చార్జి డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డి,వైకాపా నాయకులుబొజ్జ శివశంకర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ నారాయణ స్వామి నాయక్, రామాంజి, డిజిటల్ అస్టెంట్ సాయి, సి యస్ ఆర్ కో ఆర్డినేటర్ గంగిరెడ్డి పాల్గొన్నారు




## ప్రమాదకర మలుపుల వద్ద ముళ్ల పొదలు తొలగించిన సీఐ

**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** మదనపల్లి పుంగనూరు జాతీయ రహదారిపై ప్రధాన మలుపుల వద్ద ఏపుగా పెరిగిన ముళ్ళ పొదలు, సూచిక బోర్డులకు అల్లుసుకున్న తీగలతో ప్రమాదాలకు నిలయం అయింది. ఈ విషయం తెలుసుకున్న మదనపల్లి తాలూక సీఐ ఎన్ శేఖర్ సిబ్బందితో వెళ్లి ప్రమాదాలకు నిలయమైన చెట్లు, ముళ్ల పొదలను జేసిబి సాయంతో తొలగించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రమాదాలు జరిగే మలుపులను గుర్తించి అడ్డుగా ఉన్న చెట్లను తొలగించడం జరిగిందని తెలిపారు. అలాగే పలు ప్రాంతాల్లో బారికేడ్లను ఏర్పాటు చేసమని సీఐ పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



**బద్వేలు మేజర్‌న్యూస్ :** బద్వేలు మండలం ఏల్లుగారిపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందాడు.తమ పొలంలో విద్యుత్ మోటారు మరమ్మత్తు చేస్తుండగా తాతా మనవడికి ప్రమాదవశాత్తుగా కరెంట్ షాక్ తగలడంతో మనుమడు మురా విజయకుమార్ అక్కడికక్కడే మరణించడం జరిగింది. తాత మురా ప్రసాద్ పరిస్థితి విషమంగా ఉండడంతో కడప రీమ్స్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది. విజయకుమార్ కు ఏడాది క్రితం వివాహం జరిగింది ఈ ప్రమాదంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి మరణించిన విజయ్ కుమార్ పార్థివ దేహాన్ని చూసి భార్య,తల్లి బంధువుల ఆర్తనాధాలతో ఆ ప్రాంతమంతా విషాదఛాయలు అలుముకున్నాయి.

## వ్యాధి నిరోధక టీకాలతోనే బిడ్డల ఆరోగ్య సంరక్షణ సాధ్యం

**కె.వి పల్లి మేజర్ న్యూస్ :** ఐదు సంవత్సరాలలోపు పిల్లలు కలిగిన తల్లిదండ్రులందరూ తప్పనిసరిగా తమ పిల్లలకి వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని కంభంవారి పల్లె మండలం జిల్లేళమంద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ మార్గనిర్దేశకాల ప్రకారం వారి వయస్సుకు తగిన విధంగా ఎవరైతే టీకాలు వేయించుకోకుండా ఉన్నారో అలాంటి లెఫ్ట్ అవుట్ మరియు డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి వారికి పూర్తిస్థాయిలో వందశాతం టీకాలు అందజేయడమే లక్ష్యంగా "మిషన్ ఇంద్రధనస్సు" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుతెలియజేశారు.మండలంలోని గర్నిమిట్ట, గ్యారంపల్లె జిల్లేళమంద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలవైద్యాధికారుల ఆధ్వర్యాన ఆరోగ్య సిబ్బంది ఈనెల 16వతేది వరకు గ్రామాల్లో ప్రత్యేకమైన వ్యాక్సినేషన్ సెషన్స్ నిర్వహించడం ద్వారా టీకాలు అందజేయడంజరుగుతుందన్నారు. గర్భవతులు తల్లి దండ్రులుసహకరించివారిపిల్లలకు టీకాలు వేయించాలని, తద్వారా ప్రాణాంతకమైన పోలియో, క్షయ, కంఠసర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతం, హెపటైటిస్, మీజిల్స్,మెదడువాపు,రొటా వైరల్ మరియు న్యూమోనియావ్యాధుల నుండి పిల్లలను రక్షించగలమనివిజ్ఞప్తిచేశారు.జిల్లేళమంద వైద్యు రాలుడాక్టర్ సాయిశిరీషకమ్మపల్లిగ్రామంలోనిర్వ హించిన వాక్సినేషన్‌సెషన్నుపరిశీలించితల్లిదండ్రు లకు అవగాహన కల్పించారు.పబ్లిక్‌హెల్త్‌నర్సురమాదేవి, ఆరోగ్య పర్యవేక్షకురాలుగీతారాణిఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు



## దేశంలో బలమైన ప్రత్యామ్నాయశక్తిగా ఆమ్ ఆద్మీ పార్టీ

**– ఆప్ రాష్ట్ర అధ్యక్షులు శీర రమేష్ వెల్లడి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కేంద్రంలోని భారతీయ జనతా పార్టీకి బలమైన ప్రత్యామ్నాయశక్తిగా ఆమ్ ఆద్మీ పార్టీ రూపొందుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శీర రమేష్ పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా,రాయచోటి పట్టణం,ఎన్జీవో హెూం నందు మంగళవారం ఆప్ పార్టీ జిల్లా అధ్యక్షులు శశి కుమార్ చౌదరి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా శీరా రమేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ రానున్న 2024 ఎన్నికలకు ఆమ్ ఆద్మీ పార్టీ సన్నద్ధమవుతోందని,అందుకొరకు నియోజక వర్గాల వారీగాపార్టీకన్వీనర్లు విరివిగా పార్టీ యొక్క సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. అవినీతి నిర్మూలన,స్వచ్ఛమైన పాలన కొరకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రేరణతో సమాజహితులు, విద్యార్థులు, యువ కులు, మేధావులు మహిళలు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఆమ్‌ఆద్మీపార్టీలోచేరిపార్టీని బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లాఇంఛార్జి వెంకట చలపతి,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పైలా,డి.రమణ,తిరుపతి జిల్లా అధ్యక్షులు నీరుగట్టునగేష్,జిల్లాప్రధాన కార్యదర్శి యం. సుధాకర్,రాయచోటినియోజకవర్గకన్వీనర్ కే.రామాంజులు,మదనపల్లినియోజకవర్గ కన్వీనర్ యస్. రహీం,తంబళ్లపల్లినియోజకవర్గ కన్వీనర్ యం. ప్రభాకర్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందులలోని గర్ల్స్ జూనియర్ కళాశాలలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఎస్ఐ హుస్సేన్ కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి లక్ష్మి ప్రసన్న లు హాజరై విద్యార్థినీలను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినిలు ఆత్మస్థైర్యంతో సమస్యలను తెలియజేయాలని, విద్యార్థినిలు కాలేజీ వచ్చు సమయాలలో ఏమైనా ఇబ్బందులు కలిగితే పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటుందని, విద్యార్థినిలు అవసరమైనప్పుడు మహిళ పోలీసులను ఉపయోగించుకోవాలని, విద్యార్థినిలు మంచి చదువులను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య, మానస మరియు మహిళా పోలీస్ సిబ్బంది కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రైతులు,చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**– కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం బాధ్యులు ఎస్.రెడ్డి సాహెబ్ డిమాండ్**

**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాల కారణంగా నష్టపోయిన రైతులు,చేనేత కార్మికులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గం బాధ్యులు ఎస్.రెడ్డి సాహెబ్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి నిమ్మనపల్లి మండల పర్యటనలో విస్తృతంగా పర్యటించి పంటలను పరిశీలించారు.ఇందులో భాగంగా నిమ్మనపల్లి, వెంగంవారిపల్లి పంచాయతీ బాలేపల్లి గ్రామంలో చేనేత మగ్గం కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో అటు రైతులు, ఇటు చేనేత కార్మికులు తీవ్రంగా నష్టపోయారన్నారు.ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికందే సమయంలో ఇలా నీటి పాలు కావడం బాధాకరమన్నారు.అదేవిధంగా చేనేత కార్మికులు పనులు లేక ఉపాధి కోల్పోయారన్నారు. ఇలాంటి పరిస్థితులలో అధికార,ప్రతిపక్షాలు ఎలాఉన్నాయంటే ఒకరేమో నేనే ఎందుకు రావాలంటే, ఇంకొకరేమో నేనే గ్యారంటీ అని వారి స్వప్రయోజనాలు తప్పా ప్రజల ఆసరాలను ఏ మాత్రం పరిగణలోకి తీసుకోలేదని విమర్శించారు.ఈ పాలక,ప్రతిపక్ష నాయకులను ప్రజలు గమనించాలన్నారు.ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల కష్ట, సుఖాలకు మేమున్నామని భరోసానిస్తూ, మదనపల్లి నియోజకవర్గంలో ముందుకు సాగుతుందన్నారు.ఈ



కార్యక్రమంలో నిమ్మనపల్లి మండల అధ్యక్షులు ముబారక్‌ఖాన్‌తోపాటు మదనపల్లి మండల అధ్యక్షులు వై.సురేంద్ర రెడ్డి,ఆర్. నాగరాజు, ఎల్. చలపతి,మహమ్మద్ అలీ,పి. పాలేటి, భద్రయ్య, శ్రీరాములు,షామీర్ నాయకులు పాల్గొన్నారు.

## విల్లోవుడ్ కెమికల్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో పురుగుమందులపై రైతులకు అవగాహన

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలం కొనాయ పల్లె గ్రామంలోని రైతులకు విల్లోవుడ్ కెమికల్స్ లిమిటెడ్ హాంకాంగ్ వారి ఆధ్వర్యంలో పురుగుమందుల పనితీరు, పురుగుమందులు వాడే విధానం పై జాగ్రత్తల గురించి కంపెనీ ఏరియా మేనేజర్ వీరారెడ్డి అవగాహన కల్పించారు.అలాగే పురుగు మందులు,తెగులు మందులు వాడే తప్పుడు ప్రతి రైతు ముఖానికి మాస్క్ ధరించాలనీ,చేతులకు గ్లౌజులు,కళ్ళకు అద్దాలను ధరించి,గాలి వీచే దిశలో మందులను స్ప్రే చెయ్యాలని,స్ప్రే చేసే సమయంలో మద్యపానం,దూమ పానానికి దూరంగా ఉండాలని, అలాగే పిచికారి అనంతరం కాళీ డబ్బాలను భూమిలో పాతి పెట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది ఓబుల రెడ్డి,వెంకట రమణ రైతులు పాల్గొన్నారు.



పురుగు మందులపై అవగాహన కల్పిస్తున్న మేనేజర్ వీరా రెడ్డి

## గంగా, రాజరాజేశ్వరీ సమేత ముక్తిరామలింగేశ్వరుని గ్రామోత్సవం



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** స్థానిక ఎర్రగుంట్ల రోడ్డులోని పెన్నానది తీరాన సాక్షాత్తు శ్రీ రామ చంద్ర మూర్తి చే ప్రతిష్ఠితమైన రామలింగేశ్వరాలయంలో సోమవారం రాత్రి తిరుణాల మహోత్సవం అనంతరం అర్ధరాత్రి గంగా రాజరాజేశ్వరి సమేత ముక్తిరామలింగేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి వాహనంపై ఉంచి పురవీధుల్లో అట్టహాసంగా శివనామస్మరణల మధ్య ఊరేగించారు. అర్ధరాత్రి ప్రారంభమైన ఊరేగింపు తెల్లవారు జాము వరకు కొనసాగింది. భక్తులు కొబ్బరికాయలు కొట్టి. హారతులు ఇచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ వేడుకలో చక్కభజనలు, కోలాటం, డీజే, కర్రసాము ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తిరుణాల సందర్భంగా రామేశ్వరం పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కిటకిట లాడింది.

## టిడిపి అధికారంలోకి వస్తే భవిష్యత్ గ్యారంటీ

నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



**కలికిరి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మీ భవిష్యత్తుకు గ్యారంటీ ఉంటుందని పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మంగళవారం గుట్టపాలెం గ్రామపంచాయతీ ఎల్లంపల్లి దిగువ కమెలపల్లి శాకం వారి పల్లి కర్రెవాండ్లపల్లి అప్పి రెడ్డి గారి పల్లి వాడవాండ్లపల్లి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని అన్ని విధాల అందరిని ఆదుకుంటామని ఇంటింటికి తెలియజేస్తూ తెలుగుదేశాన్ని ఆదరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో నల్లారి లక్ష్మీకర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నిజాముద్దీన్ మర్రెడ్డి గుట్టపాలెం మాజీ సర్పంచ్ రమణారెడ్డి మహేష్ ఆనంద్ కలికిరి సర్పంచ్ ప్రతాప్ కుమార్ రెడ్డి పీలేరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అగస్తీశ్వర గుట్టపాలెం ఎక్స్ ఎంపీపీ వేణుగోపాల్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి

– జడ్పీటీసీ ఎమ్.రవి కుమార్ రెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** మండలంలోని పలు అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జడ్పిటిసి ఎమ్.రవి కుమార్ రెడ్డి ఆదేశించారు. మంగళ వారం పట్టణంలోని యూజీడి మినరల్ వాటర్ పైప్ లైన్ పనులను సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో చాలావరకు అభివృద్ధి పనులు పెండింగ్లో ఉన్నందున ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వాటిని పూర్తిచేసి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. ముఖ్యంగా పులివెందుల కడప గండి రోడ్లలో విస్తరణ చేపట్టడంతో కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని, అందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఆరునెల్లలోపు పనులన్నీ పూర్తి చేసి, వేంపల్లె పట్టణ సుందరీకరణను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మెగా కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ సోమేశ్వరరావు, అవినాష్, పంచాయతీ ఈవో సుబ్బారెడ్డి, ఎంపీటీసీ భారతి, వార్డు సభ్యుడు ముత్యాల ఆంజనేయులు పాల్గొన్నారు.

## టెన్నిస్ బాల్ క్రీడలకు విద్యార్థిని ఎంపిక...



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థిని రేఖ ఇండో– నేపాల్ టెన్నిస్ బార్ క్రికెట్ చాంపియన్షిప్ కు క్రీడాకారిణి ఎంపికైంది. ఈ నెల 29 డిసెంబర్ నుంచి జనవరి 2వ తేది వరకు నేపాల్ లోనీ పాట్న పట్టణంలో జరిగే భారత్ నేపాల్ వన్డే సిరీస్ చోటు దక్కించుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ (క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అర్ డి. ప్రసాద్, టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ట్రెసరర్ చందన అన్వర్ బాషా తెలిపారు. జమ్మూకాశ్మీర్ లో అండర్ -19 టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్షిప్ లో ఆంధ్ర జట్టు తరపున తన ఆటతో అందరిని దృష్టి తన వైపు చాటుకుంది. మంచి ఆట తీరును ప్రదర్శించి రేఖ ఇండో – నేపాల్ సిరీస్ కు ఎంపికైనందుకు మండల విద్యాశాఖ అధికారి ఎన్ వెంకటరమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శిల్ప,పీడీ రేష్మ, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందించారు. విద్యార్థిని రేఖ పేద కుటుంబం కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. దాతలు ఎవరైనా ముందుకు వస్తే సమస్యలు తీరుతాయని దయ ఉంచి దాతలు ఎవరైనా స్పందించి పాఠశాల పీడీ రేష్మా 9182288771 సంప్రదించి సహాయం చేయగలరు అని విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు.

## వికసిత భారత్ పథకాలను సద్వినియోగం చేసుకోండి

డిపిఓ ధనలక్ష్మి



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** వికసిత భారత్ సంకల్పయాత్ర గురించి ప్రజలకు వివరించాలని మదనపల్లె నోడల్ అధికారి, డీపీవో ధనలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఈశ్వరమ్మకాలనీ, కొత్తపల్లె పంచాయతీల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని 2047 సం వత్సరానికల్లా ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిపేందుకు సంకల్పం చేసుకున్నారన్నారు. ఐదు పథకాలు అమలు చేస్తున్నా రన్నారు. అనంతరం ఉజ్వల పథకం లబ్దిదారులకు స్టౌవ్ లు, గ్యాస్ సిలెండర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో భానుప్రసాద్ సర్పంచ్ రెడ్డెమ్మ, ఎంపీటీసీ బషీ, తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటకు భారీ ర్యాలీగా వెళ్లిన వైసీపీ శ్రేణులు



**సుండుపల్లె మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సామాజిక సాధికార యాత్ర రాజంపేటలో జరిగింది.ఈ కార్యక్రమానికి సుండుపల్లె మండలం నుండి భారీగా వైసీపీ శ్రేణులు తరలి వెళ్లారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు అనేక రకాల మేళ్లు జరిగే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలించారని మండల వైకాపా నాయకులు కొనియాడారు. రాజంపేట శాసనసభ్యులు మేడ మల్లికార్జున రెడ్డి సూచనల మేరకు మండల నలుమూలల గ్రామ గ్రామం నుంచి పెద్ద ఎత్తున వైసీపీ అభిమానులు రాజంపేట నియోజకవర్గంలో జరిగే సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయడానికి వెళు_న్నట్టు వారు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నారని, వారి నాయకత్వాన్ని బలపరిచేందుకు వెళుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వైయస్సార్సీపి కన్వీనర్ రామస్వామి రెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ రెహమాన్ ఖాన్, వివిధ గ్రామాల సర్పంచులు ఆకుల శ్రీనివాసులు, షరీఫ్, వైఎస్ఆర్సిపి మండల నాయకులు బాబు రెడ్డి,చింటూ రెడ్డి,మధు రెడ్డి, లలిశెట్టి శంకర,విద్యార్థి భాగం నాయకుడు అబ్దుల్లా,మండల ముఖ్య వైకాపా నాయకులు, సర్పంచులు,ఎంపీటీసీలు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## తొలిసారిగా అయ్యప్పల కోసం ప్రత్యేక రైలు

దక్షిణ మధ్య రైల్వే బోర్డ్ సలహాదారుడు భరత్ కుమార్ రెడ్డి

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట రైల్వే స్టేషన్‌లో శబరిమలై వెళ్ళు భక్తులకు యువ నేత రాజంపేట పార్లమెంట్ సభ్యులుపెద్దిరెడ్డివెంకట మిథున్ రెడ్డి కడప పార్లమెంట్ సభ్యులు వై.యస్ అవినాష్‌రెడ్డి కృషితో వై ఎస్ ఆర్ ఉభయ జిల్లాలో రైల్వే శాఖ తొలిసారిగా అయ్యప్పల కోసం ప్రత్యేక రైలును ఏర్పాటు చేయడం జరిగింది అందులో భాగంగా మంగళవారం రాజంపేట రైల్వేస్టేషన్ యందు శబరిమలై భక్తులకు పండ్లు,ఫలాలు అందించిన లిఉమ్మడి కడప జిల్లా పరిషత్ చైర్మన్‌ఆకే పాటి అమర్ నాథ్ రెడ్డి లిమున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి ,రాజంపేట మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చొప్ప యల్లారెడ్డి దక్షిణ మధ్య రైల్వే బోర్డ్ సలహాదారుడు భరత్ కుమార్ రెడ్డి పార్టీ నాయకులు దండు గోపి, అరిగెల సౌమిత్రి,రెడ్డి మాసి రమేష్ నాయుడు, గీతాల నరసింహారెడ్డి,టైగర్ హుసేన్,బొజ్జ పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు



## డీకేటీ భూముల వివరాలు పక్కాగా నమోదు చేయాలి

–జమ్మలమడుగు ఆర్డిఓ శ్రీనివాసులు

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని డీ కే టీ భూముల వివరాలను అధికారులు ఎలాంటి తప్పులు లేకుండా పక్కాగా రైతుల వివరాలు నమోదు చేయాలని జమ్మలమడుగు ఆర్డిఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులకు జారీ చేసి 20 సంవత్సరాల అనుభవం ఉన్న ఒరిజినల్ పట్టాదారులకు హక్కులు కల్పించాలని అన్నారు. డీకేటి పట్టా పొందిన వారు గానీ వారి వారసులు గానీ ఉంటే వారి వివరాలు తీసుకొని వాటితో పాటు ప్రభుత్వం వారిచే టికేటి పట్టా, పాస్ బుక్కు ,వన్ బి, సబ్ రిజిస్టర్ ఆఫీస్ జారీ చేసిన ఈసీ ,రెవెన్యూ రికార్డులో ఆర్ఓఆర్, వెబ్ ల్యాండ్ అడంగలుతదితర పత్రాలు సరిచూసు కొని రైతుల వివరాలు తప్పులు లేకుండా పక్కాగా నమోదు చేయాలన్నారు. డికేటి భూములు అమ్మడం గాని, కొనడం గాని రెండు నేరమేనని అన్నారు. పక్కాగా రికార్డులలో అసైన్మెంట్ దారుల వివరాలు ఉండి భూమి మీద అనుభవంలో ఇంకొకరు ఉన్నా కూడా, ఆ వివరాలను జాగ్రత్తగా అసైన్డ్ పట్టాదారుడు గాని వారు లేకపోతే వారి వారసులను గుర్తించి వారికి హక్కులు కల్పించాలన్నారు.ఈ వివరాలలో ఏవైనా అనుమానాలు ఉంటే మండల స్థాయి అధికారులతో చర్చించి అధికారులు సమన్వయం చేసుకొని వివరాలుతప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు.



రెవిన్యూ సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్డిఓ

అనంతరంరెవెన్యూశాఖఆధ్వర్యంలో నిర్మించ తల పెట్టిన పెట్రోల్ బంక్ కొరకు స్థల సేకరణ కోసం స్థానికతాసిల్దార్‌కార్యాలయంలో పాడుబడిన భవనాలను కూల్చేసి ఆ స్థలాన్ని చదును చేసి పెట్రోల్ బంకు కోసం ఫైల్ రిలీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలోతాహసిల్దార్‌రమా కుమారి,డిప్యూటీతాహసిల్దార్‌అలీఖాన్,డిటి బాలనా రాయణస్వామి,ఆర్ఐజాన్సన్, విఆర్వోలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వాన్ని క్షమించబోము

## – ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. అధికారుల సమన్వయంతో ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లిలోని ఎంపిపి సభాభవనంలో మండల అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై మండల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య లతో కలసి శ్రీకాంత్ రెడ్డి సమీక్షించారు. త్రాగునీటి ఎద్దడి గ్రామాలలో నెలకొని ఉందని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులకు శ్రీకాంత్ రెడ్డి ఆదేశించారు. జె జె ఎం నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్ట్ ఏ,వి ఎల్ సి అంశాలపై చర్చించారు. మం డలంలోని పాఠ శాలల్లో నాడు నేడు క్రింద చేపట్టిన అభివృద్ధి పనులలో వేగం పెం చాలని ఎంఈఓ లకు సూచించారు. కార్పోరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుచుండడం తో ఎంఈఓ లు పర్యవేక్షణ చేపట్టి ఉపాధ్యా యులకు నాణ్యమైన విద్యను అందేలా చూడాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్యం అందించాలని దేవలంపల్లె, కోణంపేట వైద్యాధికా రులకు సూచించారు. ఓపి సేవలను పెంచాలని, సాధారణ కాన్పులు ఎక్కువగా జరగాలని సూచిం చారు. లక్కిరెడ్డిపల్లె సిహెచ్సిలో రోగులకు మెరుగైన వసతులు కల్పించి , ఓపిని పెంచాలనీ ఇంచార్జ్ సూపర్డెంట్ భరణికి సూచించారు. రైతులను ఏ విషయంలో తిప్పుకో కండని రెవెన్యూ అధికా రులకు ఆదేశించారు. అసైన్ మెంట్ పట్టాలను శనివారం లోగా పూర్తి చేయాలన్నారు. బుధవారం జరిగే కరవు బృందం పర్యటన మండలంలో ఏయే గ్రామాలలో పర్యటిస్తుందని వ్యవసాయ, ఉద్యాన వన శాఖాధి కారులనడిగి తెలుసుకున్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు దెబ్బతిన్న అంశాలను వివరించేందుకు వర్షపాతం, పంట నష్ట నివేదిక లును సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఉదయ్ శంకర్ రాజు, ఎంపిడిఓ వెంకట్రామి రెడ్డి,వైస్ ఎంపిపి లు సమర సింహారెడ్డి, సుబ్బరా యుడు, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, విజయ భాస్కర్, సాదుల్ల, ఎంపీటీసీలు దస్తగిరి, లక్ష్మీనారాయణ, జగన్ మోహన్ రెడ్డి,శంకర్ నాయుడు, సర్పంచులు సిద్ధక నాగిరెడ్డి, జనార్ధన్ రెడ్డి,ప్రభాకర్‌రెడ్డి,ఉపసర్పంచ్ రాజారెడ్డి, వ్యవ సాయ సలహా మండలి సలహా సభ్యుడు దిన్నెపాడు రవిరాజు,గజేంద్రారెడ్డి, మాజీ సర్పంచులు కొండా ప్రసాద్ రెడ్డి, వెంకటాద్రి నాయుడు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో పండ్ల తోటల రైతులకు తీరని అన్యాయం



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** వైసిపి నాలుగున్నర సంవత్సరాల పాలనలో పండ్లతోటల రైతులకు తీరని అన్యాయం జరిగిందని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఆధ్వర్యంలో మంగళవారం నాడు రాజంపేట మండలంలోని పలు గ్రామాలలో పడిపోయిన అరటి తోటలను రాజంపేట అబ్జర్వర్ నెట్టెం వెంకటేశ్వర్లు రైల్వేకోడూరు అబ్జర్వర్ వి.హేమాంబరధర రావు, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి డాక్టర్ సుధాకర్, కోడూరు అసెంబ్లీ తెలుగు రైతు అధ్యక్షుడు నాగినేని వెంకటరమణ, రాజంపేట అసెంబ్లీ తెలుగురైతుఅధ్యక్షుడు పొట్టేటి వెంకటసుబ్బారెడ్డిలు ఆరోపించారు. లిలిమిచౌంగ్ తుఫాన్ వల్ల రాజంపేట మండలం పెద్దకారంపల్లి గ్రామంలో నేలపాటి చంద్రశేఖర్ – 2.00 ఎకరాలు, నేలపాటి కృష్ణయ్య – 5.00 ఎకరాలు, హస్తివారి గ్రామంలో హస్తి వెంకటరాజు – 2.5 ఎకరాలు, దాసరిరాజు వెంకటరామ రాజు – 5.00, హెచ్ .కొత్తపల్లి గ్రామంలో కొండూరు నరసింహ రాజు – 6.00 ఎక రాలు, చమ్మర్తి ప్రసాద్ రాజు – 5.00 ఎకరా లు, గుండాలపల్లి గ్రామంలో కుర్రపాటి చలమయ్య –6.5ఎకరాలు,దేవినేని అచ్యుతరావు. బ్రాహ్మణ పల్లి గ్రామంలో సుదర్శన్ నాయుడు – 8.00 ఎకరాలు,సాంబయ్య నాయుడు – 5.00 ఎకరాలు, చవనవారిపల్లి గ్రామంలో దుగ్గినేని రాజా – 4.00 ఎకరాలు, దుగ్గినేని మంగమ్మ – 4.00ఎకరాలు,దుగ్గినేని మల్లికార్జున – 8.00 ఎకరాలు, కొల్లవారిపల్లెలో మేక చెంగమ్మ – 3.00 ఎకరాలు, నల్లపునేని సురేంద్ర నాయుడు – 5.00 ఎకరాలు అలా రాజంపేట మండలలోని పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి తుఫాను కు నేలకొరిగిన అరటి తోటలను పరిశీలించి ఏ రైతు ఎంత మేరా నష్టపోయారని అంచనాలను తయారు చేశారు. లిలిఈ సందర్భంగా బత్యాల మరియు అబ్జర్వర్లు మాట్లాడుతూ రైతులు తుఫాను వల్ల పలు గ్రామాల్లో సుమారు 2000 ఎకరాలు తీవ్రంగా నష్టపోతే వైసిపి ప్రభుత్వం వారిని ఆదుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఒక్కో రైతుకు ఎకరాకు రెండు లక్షల మేర నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వైసీపీ పాలనలో ఎరువులు విత్తనాల ధరలు, విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి రైతుల నడ్డి విరిచి వారిని కోలుకో లేకుండా చేశారని దుయ్యపట్టారు. అందుకే తమ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తుఫాను వలన నష్టపోయిన పండ్లతోటలను పరిశీలించి అక్కడికిఅక్కడేరైతులనుఅడిగి స్వయంగా తెలుసు కొని పంట నష్టం అంచనాలు తయారు చేసి తమ నాయకుడు ద్వారాప్రభుత్వానికిఅందజేసి రైతులకు నష్టపరి హారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. వైసిపి ప్రభుత్వం రైతులను ఆదుకోకపోతే టిడిపి ప్రభుత్వం వచ్చాక ఈ నివేదిక ప్రకారం ఎవరైతేనష్టపోయారోఆ పండ్ల తోటల రైతులం దరికీ నష్టపరిహారం చెల్లిస్తామని రైతులకు హామీ ఇచ్చి భరోసా కల్పించాము. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మునక్కాయల పల్లిగ్రామకమిటీ అధ్యక్షుడు కె ఆర్ వెంకటరమణ రాజు మధ్యా హ్నంభోజనాలుఏర్పాటుచేసి దెబ్బతిన్నరైతుల పంట పొలాలను పరిశీలించడానికి హాజరైన అబ్జర్వర్లను శాలువాలుకప్పిపూలమాలతో ఘనంగా సత్కరిం చారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, పండ్ల తోటల రైతులు పాల్గొన్నారు.

# రాష్టానికి మళ్లీ సీఎం జగనన్న కావాలి

## ప్రతి కుటుంబానికి జగనన్న సంక్షేమ పథకాలు – ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** రాష్ట్రానికి మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అయితే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరిని లబ్ధి చేకూరి విధంగా చేస్తారని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు మంగళవారం నియోజకవర్గ పరిధిలోని మైలవరం మండలం వేపరాల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే " కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి పాల్గొని అనంతరంసంక్షేమ పథకాల బోర్డును ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ఆవిష్కరణ అనంతరం పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పాలనతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు మన జగనన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నారన్నారు. గ్రామ సచివాల యము పరిధిలో నాలుగున్నరేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ క్రింద దాదాపు రూ.27.054 కోట్లను పేదలకు అందించామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సంక్షేమం సాగాలని.. రాష్ట్రానికి మళ్లీ జగనే కావాలని ఆకాంక్షిస్తున్నారని వెల్లడించారు. ఇంటింటికీ ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఒక్క కార్యకర్త వివరించాలని తెలిపారు" వై ఏపీ నీడ్స్ జగన్" బుక్ లెట్ లను పంపిణీ చేశారు. మునుపెన్నడు లేనివిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయాల వ్యవస్థ తీసుకొచ్చి ప్రజల ఇంటి ముంగిటికే సంక్షేమ పథకాలు నేరుగా అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రిగా మన్నలను పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సావిత్రమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణారెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ గురెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు వినయ్, దొడియం విష్ణు, వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి మహేశ్వరెడ్డి, ఎంపీటీసీ1 కుమార్, ఎంపీటీసీ 2 శ్రావణి, నాగేంద్ర, సుంకిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఆంజనేయులు, సుబ్బారెడ్డి, సుబ్బరాయిుడు,నర్సింహారెడ్డి, నారే రాము శంకర్,వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు వైఎస్సార్సీపీ అభిమానులు పాల్గొన్నారు.



# ఘనంగా బ్రౌన్ వర్ధంతి వేడుకలు

## బ్రౌన్ గ్రంథాలయ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి

## ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** సిపి బ్రౌన్ 139వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం వేంపల్లెలో ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి బ్రౌన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ఆంగ్లేయుడైన సిపి బ్రౌన్ తెలుగు భాష నేర్చుకొని, నిఘంటువును రచించి తెలుగు భాషోద్ధారకుడిగా కీర్తింపబడ్డారన్నారు. అయితే తెలుగువాడైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలుగు భాష విధ్వంసకుడిగా తయారు కావడం దురదృష్టకరమన్నారు. అలాగే కడపలోని సిపి బ్రౌన్ గ్రంథాలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ.6.87 కోట్లు మంజూరు చేసిందని, ఇంకను నిధులు విడుదల చేయకపోవడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆ నిధులు విడుదల చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. వర్ధంతి కార్యక్రమంలో డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, నరసిం హరెడ్డి, ఉత్తన్న, అమర్నాథరెడ్డి, వేమయ్య, వెంకటేష్, మాస్, సుబ్బరాయుడు, మహబూబ్ పీరా, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చేయడం నేరం



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** గర్భస్థశిశువుకు లింగనిర్ధారణ పరీక్షలు చేయడం చట్టవిరుద్ధమని ఆర్డీవో మురళి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టరేట్లో పీసీ పీఎనోటి సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మదనపల్లె డివిజన్లోని పలుస్కానింగ్ సెంటర్లు, ప్రైవేటు ఆస్పత్రుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. దీనిపై ఆయా మండలాల పరిధిలోని ఏఎన్ఎం స్థాయి నుంచి. ప్రతి ఒక్కరు స్కానింగ్ సెంటర్లపై దృష్టి పెట్టి తనిఖీలు చేయాల్సి వుందన్నారు. గర్భిణిలకు సం బంధించి వైద్యుల ధృవీకరణ పత్రాలు వుంటేనే స్కానింగ్ చేయాలని, ప్రతి స్కానింగ్ సెంటర్ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను కనుగొనే దిశగా

# పల్లె పల్లెకు రితేష్ అన్న కార్యక్రమం

**కాశినాయన మేజర్‌న్యూస్ :** పల్లె పల్లెకు రితేష్ అన్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆరవ రోజు కాశినాయన మండలంలోని వడ్డమాను క్యాంపు నుండి చిన్నాయ పల్లె, కోడిగుడ్లపాడు, కోడిగుడ్ల పాడు ఎస్సి కాలనీ, బసనపల్లి చెన్నవరం ,రెడ్డి కొట్టాలు గ్రామాలలో పాదయాత్ర సాగింది . ఈ గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తెలుసుకునేల ఈ పాదయాత్ర సాగుతుంది. ఈ పాదయాత్రలో గ్రామాల్లోని ప్రజలను ఎంతో ఆప్యాయతగా పలకరిస్తూ వారి ఆశీస్సులను పొందడం జరుగుతుంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలను పరిష్కరించే దిశగా పరిపాలన అందిస్తామని రితేష్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బద్వేల్లు తెలుగుదేశం పార్టీ మాజీశాసనసభ్యురాలువిజయమ్మ,నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అభ్యర్థిరోషన్న, తెలుగుదేశం పార్టీ కాశినాయన మండల అధ్యక్షులు రాజారెడ్డి విజయ్ ,బంగారు గురువిరెడ్డి, శ్రీనివాసరెడ్డి ,నర్సారెడ్డి, రవీంద్రారెడ్డి,రోహిత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## వికసిత భారత్ సంకల్ప యాత్ర రథం




సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ పరమేశ్వరయ్య

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** దేశ వ్యాప్తంగా ప్రజలకు మోదీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తెలియచేయు కార్యక్రమంలో భాగంగా నేడు జమ్మలమడుగు నియోజవర్గం జమ్మలమడుగు మండలంలోని సుగుమంచి పల్లె గ్రామం కు చేరుకున్న వికసిత భారత్ సంకల్ప యాత్రరథం.మాజీమంత్రి ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు సి ఆదినారాయణ రెడ్డి ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు శ్రీ డాక్టర్ సి. రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో ప్రభుత్వం తరుపున ఎంపీడీవో ఇంచార్జ జ్ఞాన సుందరమ్మ హెల్త్ ఆఫీసర్ దీపిక,వెలుగు ఏపిఎం గురుకుమారు హౌసింగ్ ఏఈ జి.ఓబులేసు,రాజేశ్వరి దేవి,నరసింహులు అలాగే బిజెపి పార్టీ నుండి జమ్మలమడుగు అసెంబ్లీ కన్వీనర్ కొండయ్య, సుగుమంచి పల్లె సర్పంచ్ సుధాకర్ రెడ్డి రాయలసీమ మైనార్టీ మోర్చా జోనల్ ఇంచార్జ మహమ్మద్ రఫీ, శేషారెడ్డి పల్లె సర్పంచ్ గురు శేఖర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ కుమార్, కిసాన్ మోర్చా కోశాధికారి లక్ష్మీనారాయణ, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మల్లేశ్వరి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



సమావేశానికి హాజరైన ప్రజలు

## నా నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**లింగాల మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం లింగాల మండలంలోని లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమము. పులివెందుల ఏ పి కార్ల్‌సిఈఓవై.రమణరెడ్డివారిసతీమణి మాధవీ లతా రెడ్డి వృద్ధులకుఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఒక పూటవృద్ధులకుఅన్నదానకార్యక్రమాన్నినిర్వహించడంపట్ల మిక్కిలి సంతోషాన్ని కలిగించడం జరుగుతోందని ప్రతి ఒక్కరిలోనూ ఇలాంటి దేవా తత్వం అలవర్చుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా మంచిదని అన్నారు.ఈ కార్యక్రమంలో నా నేస్తం - ఫౌండర్ పూర్ణ శంకర్ నాయక్ పాల్గొన్నారు.

# వృద్ధులకు అన్నదానం

### లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో దుష్యంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలం ఇప్పట్ల గ్రామం సమీపంలో ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, వైకాపా నాయకులు చవ్వా దుష్యంత్ రెడ్డి జన్మదిన వేడుకలను లింగాల మండలం అంబకపల్లె గ్రామానికి చెందిన క్రిష్టిపాటి గంగిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దృశ్యంత రెడ్డి జన్మదిన కేకును వృద్ధుల చే కట్ చేసి అందరికీ పంచిపెట్టారు అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గంగిరెడ్డి మాట్లాడుతూ వైకాపా నాయకుడు దుష్యంత్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని తమ నాయకుని జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారుఅనంతరంలింగాలసమీపంలోనిదీనబంధుఆశ్రమంలోని నిరాశ్రయులకుఅన్నదానకార్యక్రమాన్నినిర్వహించారుగోపాల్,సాయి పాల్గొన్నారు



## మిచౌంగ్ తుఫాను వల్ల నష్టపోయిన రైతులును ఆదుకోవాలని బిజెపి రాజంపేట ఆర్డీవోకి వినతి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** మంగళవారం భారతీయ జనతా పార్టీ రాజంపేట వారి ఆధ్వర్యంలో మించౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాల అతీతంగా ప్రతి రైతును ఆదుకోవాలని రాజంపేట రెవెన్యూ డివిజనల్ అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ మిచౌంగ తుఫాన్ వల్ల రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని రైతులు ముఖ్యంగా ఉద్యానవన పంట రైతులు తీవ్రంగా నష్టపోయారని ఇప్పటికే బీజేపీ ఆధ్వర్యంలో అనేక గ్రామాల్లో బిజెపి ప్రతినిధి బృందం పర్యటించి రైతులకు మనోధైర్యం కల్పించడం జరిగింది వారిని ఓదార్చడం జరిగింది నష్టపోయిన పంటను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి డిమాండ్ చేయడం ఏమనగా నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని కనీసం వారు పెట్టిన పెట్టుబడిన వారికిచెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాజకీయాలకతీతంగా నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని ఈ సందర్భంగా బిజెపి డిమాండ్ చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వనికి రైతులకు భరోసా కల్పించే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదేమో అని అనిపిస్తున్నది ప్రతి సంవత్సరం కూడా మనకు నవంబర్ డిసెంబర్ నెలలో ఏదో ఒక తుఫాను వచ్చి రైతులు నష్టపోవడం జరుగుతున్న విషయం తెలిసిందే రైతుల అందరి తరపున నేనే అందరికీ క్రాప్ ఇన్సూరెన్స్ కడతానని చెప్పి ఈరోజు క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ కట్టకుండా రైతులు నట్టేట ముంచాడని జగన్మోహన్‌రెడ్డికి రైతులు పట్ల చిత్తశుద్ధి ఏ పాటిదో అర్థమవుతుందని తెలుస్తుంది ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 349 కోట్ల రూపాయలు ఈ తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగానికి ఆదుకునే దానికి తమ వంతు సహాయం చేసిందని రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇస్తారో ప్రకటించకపోవడం చాలా దుర్మార్గమైన చర్యకాబట్టివెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఒక ఎకరానికి రైతులకు ఏ మేరకు ఇస్తారో ప్రకటించాలని ఈ సందర్భంగాబిజెపిడిమాండ్‌చేస్తుంది.అలాగే తీవ్రగాలులవల్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు లైన్లో దెబ్బతిన్నాయని వాటన్నిటిని కూడా త్వరతగతిన రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగాబిజెపిడిమాండ్‌చేస్తుంది.బిజెపి జాతీయకిషన్‌మోర్చానాయకులు గూడూరు లక్ష్మీనారాయణచౌదరిబిజెపిసీనియర్ నాయకులు అమ్మినేని విజయేంద్ర బాబు బిజెపి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పునగాని పాపయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు తోట నగేష్ బిజెపి ఓబీసీ జిల్లా ఆర్టిఐ సెల్ కన్వీనర్ ఈ మహేష్ బిజెపి రైల్వే కోడూరు అసెంబ్లీ కో కన్వీనర్ గాదెల శ్రీనివాసులు బిజెపి మండల ఉపాధ్యక్షులు రేణు ప్రసాద్ రాజు పాల్గొన్నారు

## టెక్స టైల్ పార్కు ప్రారంభానికి చర్యలు చేపట్టాలి



ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు నియోజకవర్గం లోని మైలవరం మండలంలో చేనేతల ఆశాజనకం అయిన కలల స్వప్నం అయిన టెక్స్ టైల్ పార్కు ప్రారంభానికి నోచుకోక శిధిలావస్థలో ఉన్న భావనలు వెక్కిరిస్తున్నాయి అని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివ నారాయణ తెలిపారు మంగళవారం జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులుకి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న, అధికార యంత్రాంగం మారుతున్న మైలవరం లోని చేనేతల కోసం నిర్మించిన టెక్స్ టైల్ పార్కు భవిష్యత్ మాత్రం మారడం లేదుఅన్నారు. ాలకులు,అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ దుస్థితి ఏర్పడింది అన్నారు.2006 లో ప్రారంభమైన టెక్స్ టైల్ పార్కు నాడు రాజశేఖర రెడ్డి ప్రభుత్వం హయాంలో 2009 లో నిర్మాణం పూర్తి అయ్యింది అన్నారు. దీనికోసం నాటి ప్రభుత్వం 62 ఎకరాల భూమి కేటాయించిం దని 7 కోట్ల 60 లక్షల రూపా యలు ఖర్చు పార్కు నిర్మాణానికి కేటాయించారు అన్నారు.అన్ని వున్న అల్లుడి నోట్లో శని అన్న సామెతగా అన్ని కుదిరినా ప్రారంభానికి నోచుక్కోనీ పరిస్థితి నెలకొంది అన్నారు.పార్కు వస్తే వేల చేనేతల కుటుంబాలకు జీవనోపాధి,వ్యాపార సంవృద్ధి లభిస్తుంది అన్నారు. ప్రొద్దుటూరు, జమ్మలమడుగు చుట్టూ ప్రక్కల మండలాలు,గ్రామాలు లో చేనేతల ఎక్కువగా మగ్గల పై జీవిస్తున్నారని ఇది వస్తె కుటుంబాలు బాగుపడతాయి అన్నారు. ఎన్నికలలో చేనేతల ఓట్లు కావాలి కానీ వారి పార్కు మాత్రం ఏర్పాటు చేయరు అన్నారు.చేనేతల నేసిన బట్టలు ఉత్పత్తి మార్కెట్ లేక ఇబ్బందులు పడుతున్నారని దళారీల మీద ఏర్పడుతున్నారు అన్నారు.పార్కు వస్తె ఉత్పత్తి మార్కెట్ సదుపాయం కలుగుతుంది అన్నారు.వివిధ రకాల యూనిట్ల లో 118 ప్లాట్లు కేటాయించింది అన్నారు. పార్కులో 20 డయింగ్ 25 హ్యాండ్లూమ్ 20 పవర్లు 50 రెడీమేడ్ గర్భం యూనిట్ ఏర్పాటుకుసిద్ధం చేశారన్నారు.కానీ పార్క్ ప్రారంభం కాకుంటే ఇంకెక్కడ అన్నారు.కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన భావనలు పశువుల మేతకు నిలయంగా మారిందని అన్నారు.పార్కు భూమి అన్యాక్రాంతం అవుతున్నది అన్నారు.ప్రభుత్వాలు ఎన్నికల హామీలలో టెక్స్ టైల్ పార్కు మేమొస్తే ఏర్పాటు చేస్తామని నాటి టీడీపీ,తర్వాత వచ్చిన వైఎస్ఆర్‌సీపీ రెండు హామీలు ఇచ్చి తర్వాత మరిచాయి అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాలు కొనసాగిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తనయుడు జగన్మోహన్ రెడ్డి గారు తన తండ్రి వేసినటువంటి పునాది టెక్స్ టైల్ పార్కు ప్రారంభానికి ఎందుకు ప్రయత్నించడం లేదని అన్నారు. రానున్నది ఎన్నికల కాలం అని ఇప్పటికి అయిన రాష్ట్ర ప్రభుత్వం ప్రేమే కలల స్వగ్నమైన టెక్స్టైల్ పార్కు ప్రారంభించి చేనేతల ఇచ్చినహామీని నిలబెట్టుకోవాలని లేకుంటే రాబోవు ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లా లక్ష్మీనారాయణ,దాసు,సహాయకార్యదర్శి కొండయ్య,సభ్యులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణంతో నా జన్మ ధన్యమైంది...ఎమ్మెల్యే చింతల





**పీలేరు మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన పీలేరు పట్టణ నడిబొడ్డున వంద పడకల ప్రభుత్వాసుపత్రి నిర్మాణంతో నా జన్మ ధన్యం అయిందని ఈ జన్మకు ఇది చాలని శాసనసభ్యుడు చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిసహాయ సహకారాలతో సుమారు 23 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం 90 శాతం పూర్తి అయినదని సొంత మండలం సొంత గ్రామమైన వాల్మీకిపురంలో కూడా సుమారు 15 కోట్ల రూపాయలతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం 90 శాతం పూర్తి కావచ్చిందని త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామని చింతల తెలిపారు. తాను 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానని నాలుగు సార్లు శాసనసభ్యునిగా ఉన్నానని నియోజకవర్గంలోని ప్రజలకు సేవ చేశానని గ్రామ అభివృద్ధి చేశానని ఆ పనులు శాశ్వతం కావని ఆసుపత్రి నిర్మాణం శాశ్వితమని తాను నివాసముంటున్న ఇంటి పడమర భాగంలో సు విశాలమైన జాగాలో సాయిబాబా ఆలయానికి నిర్మించానని జీవితాంతం భక్తులతో పాటు, ఆసుపత్రికి వచ్చే రోగులు నన్ను గుర్తు పెట్టుకుంటారని చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. అయితే పీలేరులోని ఆసుపత్రి 4 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైంది. ఈ భూమి శ్రీ రౌద్రాల అంకాలమ్మ మన్యం భూమిగా ఉన్నది. అప్పటి శాసనసభ్యుడు స్వర్గీయ జీవి చంద్రశేఖర్ రెడ్డి 30 పడకల ఆసుపత్రిని నిర్మించి 1979 లో ప్రారంభించారుఈఆసుపత్రివల్ల పీలేరు చుట్టు పక్కలప్రాంతాలలోనిరోగులందరికీ అందుబాటులో ఉండేది పది సంవత్సరాల మునుపు అప్పటి శాసనసభ్యుడు ఇప్పటి పుంగనూరు శాసనసభ్యుడు మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 50 పడకల ఆసుపత్రి గా స్థాయిని పెంచారు. అన్ని రకాల రోగాలకు సంబంధించిన వైద్యులను నియమించారు. ప్రభుత్వ ఆసుపత్రి చుట్టూ ప్రహరీ గోడను నిర్మించి ఆధునిక పరికరాలను ఏర్పాటు చేశారు ప్రస్తుతం ఈ ఆసుపత్రిలో ఉన్న డాక్టర్లు అన్నివేళలా రోగులకు అందుబాటులో ఉన్నందున ఎక్కువమందిగర్భిణీలు పురుడు పోసుకుంటున్నారు. ప్రతి దినం సుమారు 300 నుంచి 500 మంది రోగుల వరకు వచ్చి ఆరోగ్యం సమస్యలను చూపించుకొని మెరుగైన చికిత్స పొందుతున్నారు.

# దేశానికే ఆదర్శం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన



– కురవంక ఎంపిటిసి బెల్లె హారతి కితాబు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన దేశానికే ఆదర్శమని కురవంక ఎంపిటిసి బెల్లె హారతి కితాబునిచ్చారు. మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా ఆదేశాల మేరకు కురువంక సచివాలయం నందు మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధి సూచించే బోర్డును,సంక్షేమ పథకాలు బుక్ లెట్లు,వైఎస్సార్సీపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బెల్లె హారతి మాట్లాడుతూ మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్ తదితర పవిత్ర గ్రంథాలతో సమానంగా భావించి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను చెప్పిన సమయానికి అమలు చేసిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. కుల,మత, రాజకీయాల కతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్సార్సీపినేనన్నారు.ప్రజల సంక్షేమం కోసం నిర్విరామంగా పనిచేస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదిం చాలని ఆమె పిలుపునిచ్చారు.అనంతరం బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి బెల్లె రెడ్డిప్రసాద్ మాట్లా డుతూ ఎమ్మెల్యే నవాజ్ బాషా సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమన్నారు.ముఖ్యంగా పంచాయతీలలో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేశామన్నారు.భవిష్యత్తులో పంచాయతీని మరింతఅభివృద్ధిచేయడమే లక్ష్యంగా పనిచేస్తామ న్నారు.ఈ కార్యక్రమంలో కురువంక సచివాలయం కన్వీనర్లులాలూసాహెబ్,పరహత్ జాన్, కనకన్న, వార్డుమెంబర్‌నాగరాజ ,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా 50 నగరవనాల నిర్మాణం



– ఏపీ ప్రిన్సిపాల్ సీసీఎఫ్ వై.మధుసూదన్ రెడ్డి వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణానికి నగరవనం ఓ మణిహారంగా రూపొందించడం జరుగుతుందని ఏపీ ప్రిన్సిపాల్ సీసీఎఫ్ వై.మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మదనపల్లి పట్టణం, పుంగనూరు రోడ్డు,బసినికొండ వద్ద సిద్ధమవుతున్న నగం వణాన్ని సీసీఎఫ్ సి.నాగేశ్వరరావుతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సీసీఎఫ్ వై.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అటవీశాఖ ఆధ్వర్యంలో 50 నగం వనాల నిర్మాణాలకి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింద న్నారు.ఇందుకుగాను 70 శాతం నిధులు మంజూరు చేసిందన్నారు. ఇందులో భాగంగానే మదనపల్లిలో నగరవణాన్ని నిర్మిస్తు న్నామన్నారు. మూడు నెలల్లోపు నగరవనాన్ని పూర్తి చేస్తామన్నారు. వాకింగ్ ట్రాకింగ్,చిల్డ్రన్స్ ప్లే జోన్,గార్డెన్ ప్రత్యే కంగా ఏర్పాటు చేస్తామ న్నారు.ఈ నగరవనంతో పిల్లలు, వృద్ధులు, ప్రజలకుఆనందం,ఆరోగ్యం, ఆహ్లాదం లభిం చడం తో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగా హన కల్పించడం జరుగుతుంద న్నారు.అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంపొందిం చేందుకు చర్యలు చేపట్టుకు న్నామన్నారు. ముఖ్యంగా రైతులు దాన్యపు పంటల నుండి ఉద్యానవన పంటల వైపు మొగ్గు చూపాల న్నారు.ఆయిల్ ఫామ్, జీడి మామిడి తోటలు పెంపకంతో పచ్చదనాన్ని పెంపొందించ వచ్చునన్నారు. అనం తరం స్థానిక అధికారులకు నగరవనం నిర్మాణంపై పలు సూచనలు,సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట డీఎఫ్ఓ వివేక్,ఫ్లయింగ్ స్క్వాడ్ డీఎఫ్ఓ పీలేరు సుబ్బారెడ్డి,సబ్ డీఎఫ్ఓ శ్రీనివాసులు,ఎఫ్ఆర్ఓ కె.మదన్ మోహన్ రెడ్డి,డీఆర్ఓ మదన్ మోహన్ మరియు అటవీశాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు షూర్యుటీ భవిష్యత్తుకు గ్యారెంటీ- బీటెక్ రవితో అడుగేద్దాం

– మారెడ్డి జయభరత్ రెడ్డి



**తొండూర్ మేజర్‌న్యూస్ :** బాబు షూర్యుటీ భవిష్యత్తుకు గ్యారెంటీ బీటెక్ రవి తో అడుగేద్దాం కార్యక్రమంలో టిడిపి ఇన్-చార్జ్ శ్రీ బీటెక్ రవి సోదరుడు మారెడ్డి జయభరత్ రెడ్డి తొండూర్ మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం పులి వెందులనియోజకవర్గం తొండూరు మండలం మల్లెల గ్రామంలో టీడీపీలి జనసేన ఉమ్మడి మ్యాని ఫెస్టో ప్రజలకు వివరిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లిమహాశక్తిలి పథకం ద్వారా మహిళలకు మరియు ప్రజలకు అందించే పథకాల గురించి కరపత్రాలను పంచి వివరించారు. రాబోయే ఎన్నికలలో లిసైకిల్ గుర్తుకులి ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని జయభరత్ రెడ్డి కోరారు.కార్యక్రమంలో తొండూరు మండల ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి ,తొండూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సింగిల్ విండో రమణ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ నరాల రవి కుమార్ రెడ్డి, జగన్ ,షఫీ, ఇనగలూరు బాబు రెడ్డి, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుచ్చా మనోజ్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, ,మల్లెల టీడీపీ నాయకులు చింతకుంట నాగిరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, భాస్కర్, సింగిల్ విండో రమణ రెడ్డి తదితర టీడీపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు



## జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సార్వత్రిక మానవ విలువల కార్యక్రమం




**పులివెందుల రురల్ మేజర్ న్యూస్ :** జేఎన్టీయూ పులివెందుల ఇంజనీరింగ్ కళాశాలలో అఖిల భారత సాంకేతిక విద్యా మండలి( ఏఐసీటిఈ) వారిచేసిఫారసుచేయబడిన ఐదు రోజుల సార్వత్రిక మానవ విలువల కార్యక్రమం ఏఐసీటిఈ వారు పులివెందుల జేఎన్టీయూ కళాశాలకు ఐదు రోజుల సార్వత్రిక మానవ విలువల కార్యక్రమం డిసెంబర్ 12 నుండి 16 వరకు సిఫారసు చేసి ఆమోదిం చారు. ఈ కార్యక్రమమునకు ఏఐసీటీఈ తరపున వినయ్ చిద్రి, కుమార్ సందవ్ బోధనా సభ్యులుగా సౌమ్య అబ్జర్వర్‌గా సిఫారసు చేయ బడ్డారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ అనం తపురం వైస్ ఛాన్సర్ ఆచార్య జి.రంగ జనార్ధన్ పాల్గొని ప్రస్తుత పరిస్థితులలో సర్వ మానవ శ్రేయస్సుకు, సార్వత్రిక మానవ విలువలకొర్సు ఈఒక్కరికివారి వ్యక్తిగత పరి పూర్ణతకు అవసరమని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సక్రమ ఎదుగుదల మనవజాతి మనుగడకు వ్యక్తిగత స్థాయి నుండి ఉన్నతికి మానవ విలువలు బాగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. వినయ్ చిద్రి మాట్లాడుతూ సంస్కారవంతమైన జీవితం సాధించాలంటే సక్రమ అవగాహనతో మానవుడు మను తాము పరిపూర్ణంగా అభివృద్ధి సాధించు కుంటే వసుదైక కుటుంబ భావన సాధ్యమవు తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితుల్లో మనోధైర్యంతో, ఆత్మ శుద్ధితో ముందుకు సాగ డానికి వ్యక్తిగత స్థాయి నుండి కుటుంబ స్థాయి కి, కుటుంబ స్థాయి నుండి జాతి స్థాయికి తద్వారా పర్యావరణసౌభ్రాతృత్వంప్రతిస్థాయి సరైన అవగా హన, తృప్తితోనే సాధ్యపడు తుందని కార్యక్రమం నిర్వహణ అధికారి ఆచార్య శేష మహేశ్వరమ్మ వివరించారు. ఒరిస్సా, తమిళ నాడు,తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక మరియు పాండిచ్చేరి నుండి 78 మంది నిష్ణాతులైన ఆచార్యులు, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం. సూర్యనారాయణ రెడ్డి అధ్యాపక, అధ్యాపకేత్ర సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటుకు రూ 1.25 లక్షలు విరాళం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి శివారు ప్రాంతమైన పుంగనూరు రోడ్డు వై జంక్షనులో ఈనెల 17న అంగరంగ వైభవంగా శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు.ఈ విగ్రహ ఏర్పాటుకు ఆరోజు పెద్ద ఎత్తున సంబరాలు చేస్తున్నారు.ఇందుకు అవసరమయ్యే డబ్బులను దాతలు విరాళం చేయాలని జేఏసీ నాయకులు విన్నవించారు.స్పందించిన కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి రూ.1.25 లక్షల నగదును జేఏసీ నాయకులకు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాజీ టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ మహర్షి (భాస్కర్ కుమార్),కూరాకుల ఆంజనేయ కుమార్,ఆకుల కృష్ణమూర్తి,బోర్ వెల్ నాగరాజులు మాట్లాడుతూ తాము అడిగిన వెంటనే శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటు కార్యక్రమాలను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని సర్పంచ్ చలపతి ఆర్థిక సాయం చేయడం సంతోషమన్నారు.ఆర్థిక సాయం చేసిన సర్పంచులు ఈ సందర్భంగా జేఏసీ నాయకులు అభినందించారు.ఈనెల 17న జరిగే శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్టకు రాష్ట్రంలోని ప్రముఖ బలిజ సంఘం నాయకులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు,వ్యాపారులు హాజరవుతున్నట్లు తెలిపారు.

## రెవిన్యూ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు,పాత భవనాలు కూల్చివేత..



పాత భవనాలను పడగొడుతున్న దృశ్యం

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలోపెట్రోల్‌బంకుఏర్పాటు చేస్తున్నట్లు అందుకు అనుగుణంగా సోమ, మంగళవారాలలో మండల కేంద్రమైన దువ్వూరులోని తెలుగంగ బంగ్లా ఆవరణంలోని పాత భవనాలను కూల్చివేశారు. ఈ ప్రదేశంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. 28 సెంట్లలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ పెట్రోల్‌బంక్‌అయితేవాహనదారులకుచాలాసులభంగా ఉంటుందని వాహన దారులుఅంటున్నారు. ఏది ఏమైనా రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయడం చాలా మంచిదని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## లైసెన్స్ కలిగిన మందులనే విక్రయించాలి

**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందిన రసాయనిక మందులను మాత్రమే రైతులకు విక్ర యించాలని, లైసెన్స్ లేని మందులను విక్రయిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొని, లైసెన్సులు రద్దు చేయబడ తాయని మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన దువ్వూరులో రసాయనిక మందుల దుకాణాలను వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తనిఖీ చేశారు. మందుల దుకాణ యజమానులు ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన మందులను మాత్రమే విక్రయిం చాలన్నారు. లైసెన్సులు లేకుండా ఇతర మందులు, విక్ర యించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దుకాణాలలో బయో మందులు, అలాగే మ్యానుఫ్యాక్సింగ్ తేదీ అయిపోయిన మందులు రైతులకు ఇచ్చినఎడలవారిపైకఠినచర్యలుతీసుకుంటామనితెలిపారు.అలాగే దుకాణా ల్లోని స్టాక్ రిజిస్టర్, సేల్స్ రిజిస్టర్లను పరిశీలించారు. మందుల దుకాణాలలో శాంపిల్ మందులు సేకరించి ల్యాబ్ కు పంపామని ఏవో తెలిపారు. వాటిని పరిశీలించిఏవైనాలోపాలుఉంటేచర్యలుతీసుకుంటామని ఆయన వివరించారు.



పురుగు మందులను పరిశీలిస్తున్న ఏవో అమర్నాథరెడ్డి

# కడవరకు అండగా అంత్య క్రియలు

– అనాధగా మారిన సమాజ సేవకురాలికి అంత్యక్రియలు

– నిరుపేదల సేవకుడు సత్య సాయినాథ్ శర్మ



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం నియోజకవర్గం ప్రజానాయకుడు నిరుపేదల సేవకుడు పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ అనాధగా మారిన సమాజ సేవకురాలికి దగ్గర ఉండి అంత్య క్రియలు జరిపించి మానవత్వం చాటుకున్నాడు..కమలాపురం పట్టణంలో 30 సంవత్సరాల నుంచి కదిరి విజయలక్ష్మి అనే మహిళ సమాజ సేవ చేస్తూ అందరి మన్ననలను పొందిింది. తన మన అనే భేదం లేకుండా తన వంతు సహాయం ఎవరు అడిగిన ముందుకెళ్లి చేస్తుండేది వైద్య పరంగా ఆమె అనుభవం ఉండడంతో అనారోగ్య పేషెంట్లకు ఇంటింటికి వెళ్లి మందులు ఇచ్చి తగిన సఫర్యలు చేసేది. ఆమె సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కమలాపురం జూనియర్ సివిల్ జడ్జి మున్సిపల్ మెజిస్ట్రేట్ కోర్టు నందు లోక్ అధాలత్ మెంబర్ కూడా నియమించారు.. అనేక వైద్య శిబిరాలలో పాల్గొని ఉచిత సేవలు చేసేది. ఇంతటి సేవా దృక్పథంతో ఉన్నవిజయలక్ష్మిగత నాలుగు సంవత్స రాలుగా అనారోగ్యా పాలవడంతో ఆమెను ఎవరూ పట్టించుకునే నాథుడు లేకపోవ డంతో కమలాపురం నియోజక వర్గం లో సేవాతత్పరత కలిగి పేద ప్రజల ఆపద్బాంధవుడిగా ప్రజల హృదయాలలో నిలిచిన పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ విజయలక్ష్మి ని చేరదీసీ ఆమెకు అవసరమైన చికిత్సను సైతం అందించారు.గత సంవత్సర కాలంగాతీవ్ర అనారోగ్యానికి గురికావడంతో రామాపురం క్షేత్రంలో ఆమెకు స్థావరం ఏర్పాటు చేసి ఆమె ఆలనా పాలనా చూడడానికి ప్రత్యేకంగా ఒక మనిషిని ఏర్పాటు చేసి ఆమె బాగోగులు చూసారు. అనారోగ్యపరిస్థితులు తీవ్రం కావడంతో విజయలక్ష్మి మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఎంతో మందికి సేవ చేసిన విజయ లక్ష్మీ కి సాయినాథ్ శర్మ దగ్గర ఉండి శాస్త్రోక్తంగా అంత్య క్రియలు జరిపించారు.కమలాపురంబ్రాహ్మణ సంఘం నాయకులు నెమలి వెంకటరమణరావు తెలుగుదేశం పార్టీ జిల్లా మీడియా ఇంచార్జ్ ఇటుకులపాటి జనార్ధన రావు ప్రొద్దుటూరు కు చెందిన ప్రముఖ జ్యోతిష్యులు శ్రీనివాస్ శర్మ తదితరుల సహాయంతో అభి చారిట బుల్ ట్రస్ట్ నిర్వాహకుడు అనాధ ప్రజల సేవకుడు విజయ్ కు చెందిన వైకుంఠ వాహనం లో విజయ లక్ష్మీ మృతదేహాన్ని శ్మశాన వాటికకు తరలించి అశ్రు నయనాలతో అంత్య క్రియలు జరిపించారు. కాగా ఎవరూ దిక్కులేని అనాధలా ఉన్న సమాజ సేవకురాలిని చేరదీసి నాలుగు సంవత్సరాలుగా చికిత్స చేపించడంతోపాటు దగ్గరుండి సొంత మనిషి లా మంత్ర యుక్తంగా శాస్త్రోక్తంగా అంత్యక్రియలు జరిపించిన సాయినాథ్ శర్మ సేవను కమలాపురం ప్రజలు ప్రశంసిస్తున్నారు. నాయకుడు అంటే సాయినాథ్ శర్మ లాగా సేవకుడిగా ఉండాలని మానవత్వం చాటాలని కమలాపురం ప్రజలు సాయినాథ్ శర్మ గురించి చర్చించు కొంటున్నారు..




# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# ఎనర్జీ అసిస్టెంట్లను సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలి



ఎంపీడీవో జయశ్రీకి వినతిపత్రం అందిస్తూ

**వల్లూరు మేజర్ న్యూస్ :** గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ సెక్రటరీలను గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని వల్లూరు మండలంలోని సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ అందరూ డిమాండ్ చేశారు. మంగళవారం భోజన విరామ సమయంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీఓ జయశ్రీ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డానియల్ జోసెఫ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వల్లూరు మండలంలోని ఎనర్జీ అసిస్టెంట్ లందరూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ వార్డు సచి వాల వ్యవస్థను తీసుకుని వచ్చి 19 శాఖల ఉద్యోగులను నియమించి సేవలందిస్తుందన్నారు. అయితే సచివాలయం ఉన్నతాధికారులు ఇందులో పనిచేస్తున్న 18 శాఖల ఉద్యోగుల పనితీరు పర్యవేక్షిస్తూ వారిసమస్యలుకూడాతెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని అన్నారు,ఒక్కఎనర్జీ సెక్రటరీలను విస్మరించి వారి బతుకులను గాలిలో దీపాలుగా మార్చేశారన్నారు. అందరిలాగే తమను కూడా సచివాల వ్యవస్థలో భాగంగా ఉంచాలని మిగతా సచివాలయ ఉద్యోగులతో పాటు తమకు కూడా 010 కింద జీతాలను అందజేయాలని కోరారు తమఉద్యోగంలోస్పష్టమైనవిధివిధానాలనుఅందించాలని పేర్కొన్నారు..



అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డానియల్ జోసెఫ్‌కు వినతిపత్రం

సూర్య

## పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

# వైఏపినీడ్ జగన్ కార్యక్రమంలో జడ్పిటిసి



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలో వివి కండ్రిక సచివాలయంలో నిర్వహించిన వై ఏపీ నీడ్ జగన్ అనే కార్యక్రమంలొ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాలననుసరించి మంగళవారం జెడ్ పి టి సి పాలింకోటరత్నమ్మ మండల వైసిపీ కన్వీనర్ సుధాకర్ రాజు, పాల్గొన్నారు. మొదటిగా డిబిటీ, నాన్ డిబిటీ ద్వారా అక్షరాల 16 కోట్ల, 96 లక్షల, 12 వేల, 845 రూపాయల మంజూరు అయినటువంటి నేమ్ బోర్డు ఆవిష్కరించారు.కార్యక్రమంలో సర్పంచులు ఎంపీ టీసీలువాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సై మల్లికార్జున్ రెడ్డికి చిరు సత్కారం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణం లో ఈనెల6,7,8వ తేదీలలో పోరుమా మిళ్లలోని చెరువుగట్టు పై వెలసిన శ్రీ భైరవ స్వామి గుడి వద్ద పున ప్రతిష్ట, సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సేవలు అందించినందుకు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి కి రాయల సేవ సమితి కమిటీ సభ్యులు పూలదండ, శాలువాలతో చిరు సత్కారం చేశా రు. ఇలాం టిమంచికార్యక్రమాలు ఎన్నో చేయా లని రాయల సేవా సమితి కమిటీ వారిని ఎస్ఐ కోరారు.

# సేవ భావం కలిగి ఉన్న కూన ఈశ్వర్ రెడ్డికి సన్మానం

**కడప మేజర్ న్యూస్ :** కడప నగరంలోని ఎర్రముక్కాయిపల్లిలో ఉన్న జీవన్ నిరాశ్రయుల వసతి గృహం వార్షికోత్సవం సందర్భంగా, ఎన్నో రకాలుగా అనాధలకు యాచకులకు నిరాశ్రయులకు సేవలందించిన శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డికి ఘనంగా సన్మానం చేశారు, జీవన్ నిరాశ్రయుల వసతి గృహం డైరెక్టర్ నాగిపోగు రాజశేఖర్ ఆధ్వర్యంలో కడప నగరంలోపలు రకాల సేవా కార్యక్రమాలు చేసిన వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర హ్యూమన్ రైట్స్ మిషన్ న్యాయ సలహాదారులు ప్రముఖ న్యాయవాది జాల ప్రభాకర్ పాల్గొని వారు మాట్లాడుతూ అనాధలను యాచకులను అలాగే నిరాశ్రయులకు మనకు ఉన్నదాంట్లో సేవలు అందించడం అభినందనీయమని తెలిపారు, సామాజిక సేవ చేయడం పుణ్య కార్యమని పేర్కొన్నారు, శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నా సేవలను గుర్తించి నాకు సన్మానం చేయడం నేను సంతోషకరంగా భావిస్తున్నానని అన్నారు, ప్రతి ఒక్కరు లేనివారికి ఉపయోగపడి ఏదో ఒక రూపంగా సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపారు, సేవ చేయడం దేవుడిచ్చిన వరంల నేను భావిస్తున్నాని అన్నారు..




శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డికి సన్మానం

# రైతుల పంట పొలాలకు చిన్న కాలువల ద్వారా నీరు అందటం లేదు

## తెలుగు గంగ ప్రాజెక్టులోనీ ఆయకట్టు రైతుల పొలాలకు నీరు అందించే పంటుపిల్ల కాలువలను ఎక్కడికి అక్కడ పూడ్చివేస్తున్న పట్టించుకోని తెలుగు గంగ అధికారులు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** తెలుగు గంగ ప్రాజెక్టులోనీ ఆయకట్టు రైతుల పొలాలకు నీరు అందించే పంట, పిల్ల కాలువలను ఎక్కడికి అక్కడ పూడ్చివేస్తున్న తెలుగు గంగ అధికారులు కానీ, ప్రభుత్వ అధికారులు కానీ స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా అన్యాయమని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి. రమణ అన్నారు. మైదుకూరు మండలం విశ్వనాధపురం పరిధిలోని 742 బై ఏ ప్రభుత్వం నుండి 42 సెంట్లకు పొలం యజమానికి నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం తీసినటువంటి పంట, పిల్ల కాలువను పూడ్చుడాన్ని రైతు సేవా సమితి మైదుకూరు పట్టణ శాఖ అధ్యక్షులు కే. రామ్మోహన్ తో కలిసి రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రమణ మాటాడుతూ తెలుగు ప్రాజెక్టు ఎస్ ఆర్ 1, ఎస్సార్ 2, బ్రహ్మం సాగర్ డ్యామ్ లోకి నీరు వస్తున్న ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆయకట్టు రైతులకునీరు అందడం లేదు ఇప్పటికే 30% పంట కాలవలను ఎవరు పొలాల పరిధిలో వారు పూడ్చి వేయడం జరిగింది. ఇప్పటికైనా తెలుగు గంగ ,ప్రభుత్వ అధికారులు స్పందించి పంట కాలవలను ఎక్కడికక్కడ మరమ్మతులు చేసి అయకట్టు రైతులకు నీరుఅందించకపోతేఒక సంవత్సర కాలంలో మొత్తం పంట కాలువలు అన్ని కూడా పూడ్చివేస్తారని కావున ప్రభుత్వంస్పందించిపంట కాలువలకు మరమ్మతులు చేసి రైతుల పొలాలకు నీరు అందించకపోతే రైతు సేవా సమితి ఆధ్వర్యంలో అయకట్టు రైతులను కలుపుకొని ఉద్యమిస్తామని వారు తెలిపారు.

# ఘనంగా ఏఐటీయూసీ 6వ మండల మహాసభ



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలో ఏఐటీయూసీ ఆరో మండల మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి జెండా ఆవిష్కరించడం జరినది. ఈ సమావేశం అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఈ దేశంలో నరేంద్ర మోడీ కులాల , మతాలు మధ్య చిచ్చుపెట్టి కార్మికుల ఉద్యమానికి అడ్డుగోడల నిలిచి వారి హక్కులను, చట్టాలను నిర్వీర్యం చేసి కార్మికుల జీవితాలను , కార్పొరేట్ శక్తులకు బజారులో అమ్మకానికి పెట్టిన విధంగా వ్యవహరించడం చాలా బాధాకరమన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పను మడమ తిప్పను అనే నినాదంతో ప్రజలను నమ్మించి, మోసం చేస్తున్నారని దానికి నిదర్శనం అంగన్వాడీలకు పక్క రాష్ట్రం కన్నా వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తానని చెప్పి, ఇవ్వకపోవడం వలన సమ్మెలోకి వెళ్లడం జరిగిందన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుంచి వేలకోట్ల రూపాయలు ఖర్చు చేయడం, ఆశా వర్కర్లకు భద్రత కల్పించకపోవడం, మధ్యాహ్న భోజన కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుని వారికి చట్టబద్రత కల్పించకపోవడం, స్వచ్ఛభారత్ కార్మికులకు 16 నెలలు వేతనాలు ఇవ్వకపోవడం, పంచాయతీ కార్మికులకు శ్రమకు తగిన వేతనం అందించకపోవడం, ఆటో, హమాలి, కార్మికులకు సంక్షేమ బోర్డు కల్పించకపోవడం, వి ఆర్ ఎ లకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం, డీజిల్, పెట్రోల్ వంట గ్యాస్ జీఎస్టీ పరిధిలోకితీసుకురాకపోవడం, కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఈ సమావేశం అబ్దుల్ అధ్యక్షతనజరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, చెన్నయ్య,,మండల నాయకులు ఆటో, హమాలి, పంచాయతీ ,భవన నిర్మాణం, మధ్యాహ్నం భోజనం, కార్మికులు పాల్గొన్నారు

# అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్‌కు కనీస వేతనం కల్పించాలి : సిఐటియు డిమాండ్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని ఐసిడిఎస్ ఆఫీసు నందు ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ సిఐటియు అనుబంధ సంస్థల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్త సమ్మె మరియు దీక్షలో భాగంగా ఐసిడిఎస్ ఆఫీస్ ముందు దాదాపు 200 మందిఅంగన్వాడిఉద్యోగులతో సిఐటియు ఆధ్వర్యం లోదీక్షలప్రారంభమైనాయి ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవప్రసాదు పాల్గొని, ఆయన మాట్లాడుతూ దేశంలో మాతృ మరణాలు మరియుశిశు మరణాలు తగ్గించడానికి, పోషక ఆహారాన్ని అందించడానికి పిల్లల సమగ్ర అభివృద్ధి పథకం ఐసిడిఎస్ మంచి కృషి చేసిందని వారన్నారు. ఈ పథకాన్ని మరింత బలోపేతం చేస్తామని ప్రకటించిన మోడీ ప్రభుత్వము దానికి తగిన నిధులు కేటాయించకుండా ప్రైవేట్ సంస్థలకు అప్పచెప్పుతుందని వారు విచారణ వ్యక్తం చేశారు రాష్ట్రములోని వైసీపీ ప్రభుత్వం పోషకాహారాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా జాప్యం చేస్తుందని వారన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు ఎక్కువ కాలం నిలువ ఉంచిన పాల ప్యాకెట్లను కాంట్రాక్టర్లు సరఫరా చేస్తున్నారని వారన్నారు. ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు బాలింతలు గర్భిణీ స్త్రీలు మరియు అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేయాలని వారి డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పిల్లల అభివృద్ధి పథకానికి ఐసిడిఎస్ తగిన నిధులు కేటాయించనందున దేశంలో ఇంకా పూసకాహార లోపం కొనసాగుతుందని వారన్నారు. ఆకలిగా ఉన్న వారి సంఖ్య పెరిగిపోయి మన దేశ స్థానం ప్రపంచంలోనే దిగజారుతుందన్నారు . అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు కల్పించాలని,. ప్రతినెలా ఒకటో తేదీనే జీతం ఇవ్వాలి అని వారు డిమాండ్ చేశారు క్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు ఓబులాపురం విజయమ్మ పోరుమామిళ్ల సిఐటియు మండల లీడర్ బొజ్జ చిన్నయ్య సుందరం జన విజ్ఞాన వేదిక మండల కార్యదర్శి గురయ్య అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షులు వినోద దేవి, పోరుమామిళ్ల మండల సెక్టార్ లీడర్లు దస్తగిరిమ్మ ,జ్యోతి, కాశినాయనమండలం ఇటుకలపాడు సెక్టార్ లీడర్ లక్ష్మీదేవి శ్రీదేవి ,కలసపాడు మండలం సెక్టార్ లీడర్లు అనురాధ రమాదేవి 200 మంది అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు మినీ అంగన్వాడీలు పాల్గొన్నారు

# 4న జరిగే క్యాబినెట్ సమావేశంలో వీఆర్‌ఏల సమస్యలను చర్చించండి

## వీఆర్‌ఏలకు కనీస వేతనం 24000 ఇవ్వాలి - ఏపీ వీఆర్‌ఏల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య డిమాండ్

**వీరపునాయన పల్లి మేజర్‌న్యూస్ :** ఈనెల 14న ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్‌ఏ) సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలని ఏపీ వీఆర్‌ఏల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య డిమాండ్ చేశారు... ఈ సందర్భంగా పత్రికలకు ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మది ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 24 వేల మంది వీఆర్‌ఏలు రాత్రి అనక పగులనక పనులు చేస్తున్నారని... వీరికి కేవలం 10500 చాలీచాలని వేతనం ఇస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని విమర్శించారు.. గ్రామాల్లో ప్రతి ప్రభుత్వ పథకం అమలులో వీఆర్‌ఏల పాత్ర కీలకమని అన్నారు. 2017 మార్చి 24వ తేదీన విజయవాడలోని అలంకార్ సర్కిల్లో వీఆర్‌ఏలు తమ సమస్యల పైన ఆందోళన చేస్తూ ఉంటే నాటి ప్రతిపక్ష నేత ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తమ ఆందోళన వద్దకు వచ్చి మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారంలోపలఅన్ని సమస్యలు పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చారని ఈశ్వరయ్య గుర్తు చేశాడు... నేటికి నాలుగున్నర సంవత్సరంగడిచినఇంతవరకు వీఆర్ ఏల సమస్యల పైన నోరు మెదపలేదని విమర్శించారు. ఈనెల 14 తేదీన జరిగే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో నైనా తమ బాధలను కష్టాలను అధ్యయనం చేసి తమకు తీపి కబురు అందిస్తారని కళ్ళల్లో ఒత్తులు వేసుకొని వీఆర్‌ఏలుఎదురుచూస్తున్నారని అన్నా



రు. రాష్ట్ర క్యాబినెట్ లో వీఆర్‌ఏలకు సానుకూలమైన స్పందన రాకపోతే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి రాష్ట్రస్థాయిలో దశలవారి ఉద్యమానికి సన్నద్ధం అవుతామని తెలిపారు.

# పేదలపై దౌర్జన్యాలు,దాడులను అరికట్టాలి

## - కలెక్టరుకు బోడెం రాజశేఖర్ వినతి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా మదనపల్లెలో పేద బడుగు బలహీన వర్గాలపై కబ్జాదారులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బీసీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బోడెం రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మదనపల్లిలో రోజురోజుకు భూఆక్రమణదారులు ఎక్కువ అవుతున్నారని, కబ్జాదారులు మితిమీరన ఆగడాలకు పేద ప్రజల బలవుతున్నారన్నారు. కార్మికుల భూములను,లారీ కార్మికులకు ఇచ్చిన భూములను సైతం కబ్జా చేస్తూ యదేచ్ఛగా పార్టీల ముసుగులో కొనసాగుతున్నారన్నారు. బాధితులు అధికారులను ఆశ్రయిద్దామంటే రాజకీయ కోణంలో ఉన్న వ్యక్తులు అడ్డుకుం టున్నారని,రౌడీ రాజకీయాలు కొనసాగుతున్నాయన్నారు. సీఎం జగన్ శాసనసభ సభ్యులుగా పెట్టిన వారు పేదలపై దౌర్జన్యాలు చేస్తూ వారి రక్తాన్ని తాగుతున్నారని అన్నారు. ఈ విషయంపై కలెక్టర్,జిల్లా స్థాయి అధికారులు వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు రామకృష్ణ,వాసుదేవ,జిల్లా అడ్వైజర్ చంద్రన్న,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామలింగయ్య,డివిజన్ గౌరవ అధ్యక్షులు జయ రామయ్య,డివిజనల్ సహాయకార్యదర్శికే. నాగేంద్రప్రసాద్,తంబళ్లపల్లెఉపాధ్యక్షులు ఆనంద, తంబళ్లపల్లి యూత్ కార్యదర్శి శేఖర్,కురబలకోట ఉపాధ్యక్షులు మల్లయ్య, మదనపల్లిసహాయ కార్యదర్శి ఎన్ మోహన ,మదనపల్లె సహాయ కార్యదర్శి వెంకటేష్ కుమార్,శ్రీనివాసులు, గురుమూర్తి బాధితులు పాల్గొన్నారు.

# తిరువాయి పాటి రామచంద్ర మూర్తికి రెడ్యం సంతాపం

## కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పిన రెడ్యం

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలం, జీవీ సత్రం కు చెందిన నేషనల్ హైవే తహసీల్దార్, మా ఆప్తులు తిరువాయి పాటి రామ చంద్ర మూర్తి (70) హైదరాబాద్ లోని స్టార్ ఆసుపత్రి లో అనారోగ్యం తో సోమవారం మృతి చెందారు. తెదేపా రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మంగళవారం ఉదయం జీవీ సత్రం లోని రామచంద్ర మూర్తి స్వగృహం లో ఆయన మృత దేహం పై పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులు, ఆయన సతీమణి శ్రీమతి లక్ష్మి, సోదరుడు పోరుమామిళ్ల ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు శ్రీధర్ మూర్తి, వారి సతీమణి మైదుకూరు జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయురాలు శ్రీమతి విద్యా వతి తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్బంగా రెడ్యం మాట్లాడుతూ నీతి, నిజాయితీ, నిబద్ధత తో రామచంద్ర మూర్తి జీవించారాని అధికారిగా నిక్కచ్చిగా వ్యవహరించారానికొనియాడారు. మైదుకూరుప్రాంతం లో తిరువాయి పాటి ఉమ్మడి కుటుంబం అని వారి ఐక్యత అందరికి ఆదర్శం అని రెడ్యం పేర్కొన్నారు.



# సమస్యల పరిష్కారానికై అంగన్వాడీల నిరవధిక సమ్మె

– ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని,సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలు ఇతర సమస్యల పరిష్కారానికై నిరవధిక సమ్మెకు దిగడం జరిగిందని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకురాళ్లు ప్రకటించారు.మంగళవారం స్థానిక ఐసిడియస్ కార్యాలయం ఎదుట ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు మధుర వాణి,గంగాదేవీ, విజయ,భాగ్యమ్మ, సుజనా,గీతా, లక్ష్మీదేవీ అంగన్వాడీ కార్యకర్తలు,హెల్పర్లు సమ్మెలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలని,వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని,వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని,మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు.హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50 ఏళ్లకు పెంచాలన్నారు. రాజకీయ జోక్యం అరికట్టాలని,ఎఫ్.ఆర్.ఎస్ రద్దు చేయాలని,అన్ని యాపులను ఒకే యాప్ గా మార్చాలని పేర్కొన్నారు.సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,భీమా అమలు చెయ్యాలన్నారు.పెండింగులో ఉన్న సెంటర్ అద్దెలు,2017 టిఎ బిల్లులు,ఇతర బకాయిలు వెంటనే ఇవ్వాలని కోరారు.వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కృంచాలని,రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు.లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేస్తూ,ప్రీ స్కూల్ బలోపేతం చెయ్యాలని కోరారు.

# 17న మదనపల్లెలో శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహావిష్కరణ

– హాజరుకానున్న అతిరథ మహారధులు

– జయప్రదం చేయాలని బలిజ జేఏసి నాయకుల పిలుపు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రజల ఇబ్బందులను గుర్తించి సముద్రాల లాంటి చెరువులు త్రవ్వించి నీటి నిల్వలు చేసి ప్రజలను ఆదుకున్న మహారాజు,రత్నాలను రాశులుగా పోసి అమ్మిన ఘన చరిత్ర కలిగిన విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలు అందరివాడు అని బలిజ జేఏసి నాయకులు పేర్కొన్నారు.మదనపల్లె మండలం పుంగనూరు రోడ్డు బసినికొండ వై జంక్షన్ నందు మంగళవారం శ్రీకృష్ణ దేవరాయలు కాంస్య విగ్రహ ఆవిష్కరణకు సంబంధించిన గోడపత్రికలను బలిజ జేఏసి ఆద్వర్యంలో విడుదల చేశారు.ఈనెల 17న నిర్వహించే శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బలిజ కులస్తులు,అభిమానులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలంటూ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.స్థానిక పుంగనూరురోడ్డులోని వై జంక్షన్ వద్ద విగ్రహావిష్కరణ పనులు జరుగుతున్న విషయం తెలిసిందే.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలిజ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహావిష్కరణతో ఏళ్లనాటి బలిజల కళ నెరవేరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే నవాజ్ బాషా,చిత్తూరు ఎమ్మెల్యే జంగాలపల్లె శ్రీనివాసులు, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు,టీటీడీ మాజీ పాలకమండలి సభ్యులు పోకల అశోక్ కుమార్,కర్ణాటక నుంచి జయరామయ్యతోపాటు ఇతర ముఖ్య నేతలు హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి బలిజ కులస్తులు పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలంటూ నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బలిజ జేఏసీ నాయకులు వై.యస్.మునిరత్నం,కత్తి రాజు, నాగరాజ,ఆంజనేయ ప్రసాద్,బీవీ రమణ,ఆకుల కృష్ణమూర్తి, చంద్రశేఖర్,అండే శివప్రసాద్, ప్రసాద్,జయరాం,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.



# కరువు, తుఫాను వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

14న రాష్ట్రవ్యాప్త ఆందోళన జయప్రదం చేయండి – కడప జిల్లాలో కరువు పై స్పందించని ఎమ్మెల్యేలు, ఎంపీ

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర. ,జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఒకవైపు కరువు, మరోవైపు మిచౌంగ్ తుఫాను వల్ల ప్రజలు పెద్ద ఎత్తున నష్టపోయి కష్టాల్లో ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా లేదని కరువు,తుఫాన్ సహాయక చర్యలపై డిసెంబర్ 14న జిల్లా కలెక్టరేట్ల వద్ద జరుగు ఆందోళనలు జయ ప్రదం చేయాలని మంగళవారం నాడు జమ్మల మడుగు ఆర్ అండ్ బి నందు సిపిఐ ఆధ్వర్యంలో అఖిలపక్ష0 రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిం చడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్రంలో ఈశాన్య, నైరుతి ఋతుపవనాలు దరి చేరక తగినంత వర్షపాతం నమోదు కాలేదు అన్నారు. వర్షాలు వస్తాయన్న నమ్మకంతో రైతులు దుక్కి దున్ని, ఎరువులు, విత్తనాలు విత్తితే మొలకెత్తకుండానే బుగ్గిపాల య్యాయి అన్నారు. అరాకొరగా వేసిన పంటలు కూడా తెగుళ్లు, వర్షాభా వంతో పూర్తిగా ఎండిపోయాయన్నారు. మరో మారు కడప జిల్లా కరువు వాతన పడ్డప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 103 కరువు మండలాల జాబితాలో ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో ఒక్క మండలం కూడా కరువు జాబితాలో చేర్చకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అన్నారు. ఎన్నికల ముందు నీటి పారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రతి గ్రామానికి తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించి కరువు, వలసలు, ఆత్మహత్యల నుండి శాశ్వతంగా విముక్తి చేస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటిన గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగు గంగా, వెలుగొండ, రాజోలి ప్రాజెక్టులు, పంట కాలువలు పూర్తికి అవసరమైన నిధుల కేటాయింపులో తీవ్రమైన నిర్లక్ష్యం చేయడం వల్ల రాయలసీమ మరో మారు కరువాతన పడ్డది అన్నారు. రాయలసీమ నీటి వెతలు తీరేందుకు జాతీయ హెూదా కలిగిన పోలవరం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టంతో పూర్తి చేయడంద్వారానీటి సర్దుబాట్ల ద్వారా రాయలసీమకు నీటినందించే వెసులుబాటును కూడా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పోలవరానికి నిధులు కుంటి సాకులు వెతుకుతోందన్నారు. ప్రాజెక్టు సామర్థ్యాన్ని తగ్గించి బ్యారేజిగా మార్చ బోతున్నదన్నారు. కర్ణాటక, తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో ఎగువ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హెూదా, కృష్ణా జలాల పునః పంపిణీ పేరుతో ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్టుల వారీగా కేటాయించిన నీటిని పున సమీక్ష చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ తీసుకువచ్చి, శ్రీశైలం, నాగార్జునసాగర్ కే ఓ ఆర్ ఎం బి పర్యవేక్షణలోకి నెట్టడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రాయలసీమ ప్రయోజనాల కు పెనుముప్పు కలిగించడం వంటి చర్యలను జగన్మోహన్ రెడ్డి ప్రశ్నించకపోవడం వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల ప్రయో జనాలను పణంగా పెట్టడమే అన్నారు. ఒకవైపు కరువు వల్ల నష్టపోయిన రైతాంగం ప్రజల వివరాలు సేకరించడం పూర్తికా కుండానే మరోవైపు మించౌగ్ తుఫాను వల్ల పంటలు పూర్తిగా నేలమట్టమ య్యాయి అన్నారు. వరుస అతివృష్టి అనావృష్టి వల్ల నష్టపోయిన రైతాంగానికి మరో మారు వచ్చిన కరువు తుఫాను వల్ల చేతికొచ్చిన పంటలు చేలోనే తడిసి ముద్దయ్యాయున్నారు. పెట్టుబడి భారం పెరిగిపోయి అధిక వడ్డీలకు అప్పు చేసి వేసిన పంటలు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయి చేసిన అప్పులు తీరకపోతే అవమానభారాలతో రైతులకు ఆత్మహత్యలు శరణ్యం అవుతున్నాయన్నారు.తక్షణం ప్రభుత్వం స్పందించి కరువు తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగం వివరాలు సేకరించి ప్రస్తుత స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం నష్టపరిహారాన్ని, పంటల బీమా పరిహారాన్ని చెల్లించాలన్నారు. ప్రత్యా మ్నాయ పంటలకు విత్తనాలు ఎరువులు పురుగు మందులు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. వ్యవసాయ రుణాలు మాఫీ చేసి కొత్తగా రుణాలు మంజూరు చేయాలన్నారు. సూక్ష్మ నీటి సేద్యం పరికరాలపై ఇచ్చే రాయితీని పెంచి ఇవ్వాలన్నారు. దెబ్బతిన్న రోడ్లు కాలువలు కరెంటు రహదారుల పునరుద్ధరణకు నిధులు కేటాయించాలన్నారు. నీటిపారుదల ప్రాజెక్టును పంట కాలువల పూర్తికి అవసరమైన నిధుల కేటాయింపు జరగాలన్నారు. కరువు తుఫాను జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర పరిశీలక బృందాలను పంపించి కేంద్ర ప్రభుత్వం సహాయ చర్యలు చేపట్టాలన్నారు. కరువు మాన్యువల్ ను కూడా సమూలంగా మార్చాలన్నారు.జిల్లాలో ఇంతటి విపత్తు సంభవించిన జిల్లాలో ఎంపీ ఎమ్మెల్యేలు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ముఖ్య మంత్రి సొంత జిల్లాలో కరువు విలయతాండవం చేస్తున్న కరువు జాబితాలో ఒక్క మండలం చేర్చకపోతే ఒక్క ప్రజాప్రతినిధి కూడా మాట్లాడకపోవడం ప్రజల పట్ల వీరుకున్న చిత్తశుద్ధి బయటపడుతుందన్నారు. జిల్లా పరిషత్ సమావేశంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కరువు పై ప్రస్తావన చేస్తే అధికార పార్టీ మంత్రి ప్రజాప్రతినిధులు కరువు పై అవహేళన చేయడం వారి అహంకారానికి పరాకాష్ట అన్నారు.కరువు తుఫాను సహాయక చర్యలకై ఈనెల 14న కలెక్టరేట్ల వద్ద జరుగు ఆందోళన జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.సమావేశంలో రైతు సంఘం నాయకులు సుబ్బారెడ్డి భాస్కర్ సిపిఐ నాయకులు ప్రసాదు ఓబులేసు నారాయణ దాసు విజయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు పుష్పరాజు జనసేన నాయకులు అల్లం సూరి ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహులు మునిస్వామి సిపిఐ మైలవరం మండల నాయకులు కృష్ణ రమణ మధు మునిరెడ్డి ధనుంజయ టిడిపి రైతు సంఘం నాయకులు మల్లికార్జున సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

# నాగేష్ కొండ,శ్రీ నాగనాగేశ్వర స్వామి దేవస్థానంలో పోటెత్తిన భక్తులు

వృషభ రాజుల బండలాగు పోటీలు – వచ్చిన భక్తులకు పలుచోట్ల అడుగడుగునా అన్నదానాలు – సాంస్కృతిక కార్యక్రమాలు

కార్తీక మాసంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన నాగేష్ కొండ – భక్తుల ముక్కుబడితో ప్రత్యేక పూజలు అభిషేకాలు

కొండపై శివుని దర్శించుకోవడానికి బారులు తీరిన జన సమూహం – కొండపై కోనేటి బావిలో నీటిపై తేలేవారిని చరిత్ర





**మైదుకూరు మేజర్ న్యూస్ :** శ్రీ నాగ నాగేశ్వర స్వామి దేవస్థానం మైదుకూరు నియోజకవర్గం లోని పుల్లూరు గ్రామం కాజీపేట మండలం నాగేష్ కొండగా పేరుగాంచిన చోటు అనేకమంది భక్తులు మొక్కుబడిగా కోరికలు నెరవేరినందుకు మరియు కోరికలు తీర్చుకోవడానికి కొండపైకి మెట్ల మార్గంలో మరియు వాహనాల ద్వారా భక్తులకు అన్ని విధాల సౌకర్యాలతో చోటు కల్పించడం జరిగింది. మొదటి కార్తీక సోమవారం నుండి చివరి నాలుగవ సోమవారం వరకు నిరంతర పూజలతో ముక్కుబడులతో సాంస్కృతిక కార్యక్ర మాలతో అలరించసాగాయి. చివరి రోజున వృషభ రాజుల బండలాగు పోటీలతో నిత్య అన్నదానంతో కార్యక్ర మాలను వీక్షించడానికి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు.వచ్చిన భక్తులకు పలుచోట్ల అడుగడు గునా అన్నదానాలు జెయింట్ బిల్లు కొండ కింది భాగంలో చిన్నపాటి అంగళ్ళు బొమ్మలు తిను బండా రాలతో ప్రసాదాలతో కార్తీక మాసంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన నాగేష్ కొండభక్తుల ముక్కుబడితో ప్రత్యేక పూజలు అభిషేకాలుకొండపై శివుని దర్శించుకోవడానికి బారులు తీరిన జన సమూహం చరిత్రలో భాగంగా కొండపై కోనేటి బావిలో నీటిపై తేలేవారిని చరిత్రగా పెద్దలు చెప్పడం ఎప్పుడు వాటిలో నీరు నిల్వ ఉంటుందని అలాగే నాగేశ్ కొండ పై నుండి సొరంగపు గృహ మార్గాలు ఉండేవని వాటి ద్వారా నాగేష్ కొండ నుండి ముక్కోండ కొండ వరకు స్వరంగ మార్గాలు ఉన్నట్లు రాజుల రహస్య మార్గాలుగా పేరుగాంచిం దనికథలుగాచెప్పుకుంటున్న వంశపారంపర్య పెద్దలు చెప్పినట్లు అనేక కథలతో చెప్పుకుంటున్నారు.





# వైసిపి బస్సు యాత్ర తుస్సు యాత్ర అయింది

### జనసేన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ముఖరం చాన్



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** సమాజిక సాదరికత పేరుతో మంగళవారం రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం వర్గంలో బస్సు యాత్రను మొదలుపెట్టిన వైసిపి నాయకులు పూర్తిగా ఆ యాత్రకు ప్రజల స్పందన కరువైందిఅన్ని జనసేన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ముఖరం చాన్ అన్నారు ఈ సందర్భంగా నేటి దిన పత్రిక సూర్య ప్రతి నిధి తో మాట్లాడుతూ రాజంపేటకు పూర్తిగా అన్యాయం చేసిన వైసీపీ నాయకులు ఏ మొహం తీసుకుని ప్రజల ముందు వస్తున్నారో ప్రజలకు ముందు సమాధానం చెప్పాలి.స్వతంత్ర మునుపు ఏర్పడిన రాజంపేట పార్లమెంటును పూర్తిగా తుడిచి పెట్టే విధంగా పెత్తనాన్ని చలాయించుకున్న వైసిపి ప్రజల నోరులు కొట్టి రాజంపేటకు అన్యా యం చేసిన సందర్భము. కుట్రలతో కుతంత్రాలతో అధికారం ఉంది కదా అని చెప్పి రాజంపేటను దారుణమైనటువంటి పద్ధతిలో ఇష్టానుసారంగా విడదీయడం చాలా దారుణమైన పరిస్థితి . ప్రజలు గమనిస్తున్నారు రెండు ప్రాజెక్టు లు కొట్టుకు పోయిన ఈనాటికి వాటి స్థితిగతి పట్టించుకోని ప్రభుత్వం మరి రోడ్లు పరిస్థితి దారుణం ఏ ఒక్కటి పూర్తి చేయలేని పరిస్థితుల్లో స్థానిక వైసీపీ ఎమ్మెల్యే రాజంపేట మున్సిపాలిటీ ఎక్కడ వేసిన చెత్త అక్కడే వైసిపి వాళ్లు పట్టించుకునే పాపను పోలేదు ఈ విధమైన పరిస్థితుల్లో సామాజిక సాధురికత పేరుతో బస్సు యాత్రను చేయడం హాస్యా స్పందంగా ఉంది రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితుల్లో ఈ వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వంలో పెద్దలు ఉన్నారు ప్రజలు పూర్తిగా గమనిస్తున్నారు 2024లో కచ్చితంగా వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించి ఒక మంచి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా ప్రజల ఆలోచిస్తున్నారు పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఈ రాష్ట్ర భావితరాల కోసం పుంజుకుంటుంది ఈ వైసీపీ పెత్తందారి ప్రభుత్వం తుడిచిపెట్టక పోవడం ఖాయం. ఈ పెత్తందారి వ్యవస్థను ప్రజలు పూర్తిగా పక్కన పెట్టే ఆలోచనలో ఉన్నారు. వీరి ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుండి దోచుకోవడం కోవడం తప్ప దాచుకున్నోళ్ళను కాపాడుకోవడం లో ఈ ప్రభుత్వం సఫల్యమైంది లా అండ్ ఆర్డర్ లేదు ఏ విధమైనటువంటి పరిస్థితుల్లో శిశు సంక్షేమలు సరైన పద్ధతుల్లో నడవడం లేదు విద్య లేదు వైద్యం లేదు ఉపాధి లేదు ఎన్నో విషయాల్లో అభివృద్ధి కుంటపడింది ఏం సాధించారు అని చెప్పి సాదరికత యాత్రలు చేస్తారు పనిచేయలేని ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండని ఎంపీలు తమ సొంత నియోజకవర్గం ఎంపీలు మంత్రులు పారుదల చాటున ప్రయాణం చేసే ముఖ్యమంత్రి మరి ఈ రాష్ట్రం ఎప్పుడు చూసి ఉండదు రాబోయే రోజుల్లో జనసేన తెలుగుదేశం ఉమ్మడి కార్యచరణతో ఏర్పడే ప్రభుత్వం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకులు అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించే నాయకులు ఈ రాష్ట్రం చూడబోతుంది మంచి అనుభవిజ్ఞులు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాబోతున్నారు. కల్లి బుల్లి మాటలు చెప్పి ప్రజలకు మోసం చేసి ముఖ్యమంత్రి పదవికి విలువ లేకుండా చేసిన వైసీపీ ప్రభుత్వానికి మంత్రులకు ఎమ్మెల్యేలకు ఇంక మీదట ప్రజల్లో స్థానం ఉండదు.ప్రజలలో నమ్మకాన్ని కోల్పోతే బస్సు యాత్రలు కాస్త తుస్సు యాత్రలుగా మారే సందర్భము కళ్లెదురుగా నిలబడుతుందిఅన్ని అన్నారు.

# పోరుమామిళ్లలో తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని జిడిఎస్ యూనియన్ గ్రామీణ తపాలా ఉద్యోగులు పి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పోరుమామిళ్ల పోస్టాపీస్ ఆవరణంలో మంగళవారం నుండి నిరవదిక సమ్మె ప్రారంభమైనదనితెలిపారు. ఈ సమ్మెలో భాగంగా యూనియన్ నాయకులు మాట్లాడుతు సివిల్ సర్వీస్ హెూదాతో పాటు 12 , 24, 36 సర్వీస్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని,తపాలా ఉద్యోగులకు ఐదు లక్షల గ్యారెంటీ 5 లక్షల రూపాయల గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని, కనీస ఆరోగ్య భద్రత గ్రామీణ తపాలా ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులు కల్పించాలని మరియు కమలేష్ చంద్ర కమిటీ సిఫారసును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి గారు అంగన్వాడీ లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

### – అంగన్వాడీ వర్కర్ల ధర్నాకు మద్దతు తెలిపిన యుటిఎఫ్ సంఘం జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్



**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేలు సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సిడిపిఓ) కార్యాలయం వద్ద మొదటి రోజు సమ్మె సందర్భంగా అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ అంగన్వాడి,మినీ అంగన్వాడీ,హెల్పర్స్ పేద ప్రజలకు ఆహారం,విద్య అందించడానికి అనేక రకాల సేవలు చేస్తున్నారని కరోన కాలంలో కూడా ఇంటింటికి తిరిగి గర్భిణులు, బాలింతలు పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించడం వంటి అనేక సేవలు చేశారని అటువంటి వర్కర్లకు కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టిచాకిరి చేయిస్తున్నాయని కరోనా సోకి వందలాదిమంది స్కీమ్ వర్కర్లు చనిపోయిన కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని, అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని, నెలకు 26,000/- రూ, కనీస వేతనం,పీఎఫ్,ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 05 లక్షలు వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని మరణించిన వారికి 50 లక్షల బీమా పథకం అమలు చేయాలని వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలను పెంచాలని ప్రభుత్వమే గ్యాస్ ను సరఫరా చేయాలని అంగన్వాడి వర్కర్లను ఎఫ్ఆర్ఎస్ విధానంనుండిమినహాయించాలని, మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని హెల్పర్లకు ప్రమోషన్ల నిబంధనలు రూపొందించాలని, రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని తెలంగాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తామన్న ముఖ్యమంత్రి మాటను నిలబెట్టుకోవాలని రేషన్ కార్డులు సంక్షేమ పథకాలు అమలు చేయాలని బద్వేలు ప్రాజెక్టు పరిధిలో సాంకేతిక కారణాలవల్ల నిలిచిపోయిన అంగన్వాడీ వర్కర్స్ యొక్క వేతనాలను చెల్లించాలని పెండింగ్ లో ఉన్న సీమంతపు బిల్లులను చెల్లించాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని నూతన పోషన్ ట్రాకర్ యాప్ ను రద్దు చేయాలని ప్రాథమిక ఆరోగ్య, విద్య,పోషకాహార సర్వీసుల ప్రైవేటీకరణ విరమించాలని నూతన విద్యా విధానం రద్దు చేయాలని సార్వత్రిక ఆరోగ్య హక్కు కోసం చట్టం చేయాలని, నిత్యావసర ధరలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, అంగన్వాడి యూనియన్ గౌరవ అధ్యక్షు రాలు కె. సుభాషిని ప్రధాన కార్యదర్శిఆర్. హుస్సేనమ్మ, ప్రాజెక్టు నాయకురాళ్లు జయప్రద, శోభదేవి,సత్యవతి, కళావతి, రాధమ్మ, విజయమ్మ, తులసమ్మ,వెంకట నరసమ్మ,వసంతమ్మ, శ్రీలత, లీలావతి,కళావతి, కృష్ణవేణి,ప్రవీణ, ఉమాదేవి, లక్ష్మీనరసమ్మ, మహాలక్ష్మి బద్వేల్,గోపవరం, అట్లూరు, బి.కోడూరు అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు మినిఅంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఎన్ఎంయుఏ కమిటీ ధర్నా



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్న్యూస్:** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం ప్రొద్దుటూరు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఎన్ఎంయుఏ రాష్ట్ర నాయకులు వై. ఆర్. కె. రెడ్డి ఆధ్వర్యంలో డిపో కమిటీ గేట్ మీటింగ్, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎంయుఏ రాష్ట్ర నాయకులు రామకృష్ణమాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయుఏ నాయకులు బిసి రెడ్డి, డిపో సెక్రటరీ భాను ప్రసాద్, గ్యారేజ్ సెక్రటరీ అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు దువ్వూరులో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** నేడు మండల కేంద్రమైన దువ్వూరులో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు దువ్వూరు అయ్యప్ప సేవ సమితి సభ్యులు, గోవింద స్వాములు తెలిపారు. మంగళవారం అయ్యప్ప సేవా సమితి సభ్యులు ,గోవింద స్వాముల సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ నేడుబుధవారం సాయంత్రం ఐదుగంటల నుండి స్థానిక గంగమ్మ ఆలయం నుండి దువ్వూరు పుర వీధుల వెంట వినాయక స్వామి దేవాలయం వరకు గ్రామోత్సవం కొనసాగుతుందని తెలిపారు.గ్రామోత్సవంలో అయ్యప్ప స్వామి తో పాటు, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శివ పార్వతుల ఉత్సవ మూర్తుల ఊరేగింపు జరుగనుంది. ఇందులో హైదరాబాద్ కు చెందిన అయ్యప్పలచే, అయ్యప్ప గీతాలాపనలు, మహిళల కోలాటాలు, మంగలవాయిద్యాలతో మేలతాలల నడుమ కన్నేస్వాములతో కలశొత్సవము, పిల్లలచే దీపోత్సవము, నిర్వహించనున్నారు. అనంతరం రాత్రి తోమ్మిది గంటలకు వినాయక స్వామి గుడి వద్ద అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించనున్నట్లు అయ్యప్ప సేవా సమితి సభ్యులు గోవింద స్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులందరు పాల్గొనవలసిందిగా వారు తెలిపారు.



# అంగన్వాడి కార్యకర్తలకు హెల్పర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి



**మైదుకూరు మేజర్న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని పలుత పాల్గొన్నారు పరిష్కరించకపోవడంతో సమ్మెకు పిలుపు ఇవ్వడం జరిగింది జాయింట్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు ఉదయం 10 గంటలకు సమ్మె సైరన్ మోగింది అందులో భాగంగా మైదుకూరు ప్రాజెక్టు దగ్గర అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు ధర్నా చేయడం జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి శ్రీరాములు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఏఐటీయూసీ అనుబంధ జిల్లా అధ్యక్షురాలు కామ్రేడ్ చెన్నమ్మ సిఐటియు అనుబంధ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాళ్ళు కామ్రేడ్ వెంకటసుబ్బమ్మ కామ్రేడ్ ధనమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తలతో హెల్పర్లతో గొడ్డు చాకిరి చేయించుకుంటూ కనీస వేతనాలు ఇవ్వకపోవడం బాధాకరమని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ కింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని జీవితంలో సగం పెన్షన్ రూపంలో ఇవ్వాలని మినీ అంగన్వాడీ కేంద్రాలను అంగన్వాడి కేంద్రాలుగా మార్చి వేతనాలను పెంచాలని యాపులను తగ్గించాలని పై సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని సందర్భంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు కాజీపేట మండలాలకు సంబంధించిన ఆర్ సెక్టార్లకు సంబంధించిన అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్పస్వామి గ్రామోత్సవం

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** స్థానిక ఎర్రగుంట్ల రోడ్డు లో పెన్నానదీతీరంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం సాయంత్రం అయ్యప్పస్వామి గ్రామోత్సవాన్ని స్వామి అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేకువజామున స్వామి వాకి పంచామృతాభిషేకం, సుగంధ, పూజాద్ర వ్యాలతో అభిషేకించి ప్రత్యేకంగా అలంకరించారు. శరణుఘోషల మధ్య స్వామివారి ఉత్సవ మూర్తికి ప్రాకారోత్సవం చేశారు. సాయంత్రం అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా రూపొందించిన రథంపై ఆశీనులను చేసి అమ్మవారిశాల వద్దకు తీసుకువచ్చారు. అయ్యప్పస్వామి, శివ పార్వతుల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేసి గ్రామోత్సవాన్ని నిర్వహిం చారు. కేరళ సింగారిమేళం, కళాకారుల వేషధా రణలు, మంగళవాయిద్యాల సందడి, బాణసంచా పేకుల్ల మధ్య అట్టహాసంగా గ్రామోత్సవం జరిగింది. మహిళలు దీపాలతో స్వామివారికి స్వాగ తం పలికారు. దారివెంబడి భక్తులు కొబ్బరి కాయలు కొట్టి కర్పూర హారతులు ఇచ్చి భక్తిశ్రద్ధలతో శరణువేడారు. అమ్మవారిశాల నుంచి ప్రారంభమైన గ్రామోత్సవంమెయిన్బజార్,దర్గాబజార్, గాంధీ రోడ్డు, హెూమస్పేట మీదుగా శివాలయం చేరుకుంది. స్వామి అయ్యప్పసేవా సంఘం అధ్యక్షుడు నామా రమేష్ బాబు, ఉపాధ్యక్షుడు మనోహర్, కార్యదర్శి వి.ఏ.పద్మ నాభయ్య, కోశాధికారి టి. వినోద్కుమార్. పిఆర్ఓ సంతోష్. స్వామి అయ్యప్ప సేవాసంఘం. శ్రీ అమృతేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప దీక్ష దారులు. భక్తులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26వేలు ఇవ్వాలి

## – అంగన్వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేయాలి



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** అంగన్వాడీ అక్కా, చెల్లెమ్మలకు తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచుతామన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ నీటి మీద వ్రాతలుగా మిగిలిపోయిందని, అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు,మినీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ %ం% హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి డిమాండ్ చేశారు.మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమ్మె సందర్భంగా సుండుపల్లి అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీలు ఆందోళనలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగన్నర సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పిన హామీ మేరకు తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగా వెయ్యి రూపాయలు వేతనం అమలు చేయాలని,కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని,2022లో సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేయాలని ఇచ్చిన తీర్పు అమలు చేయాలని కోరినా ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయని కారనంగానే సమ్మె భాట పట్టామని సమ్మెకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలిపారు.గత 48 సంవత్సరాలుగా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు అనేక సేవలందిస్తున్న కనీసం ఉద్యోగ భద్రత లేదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదన్నారు . సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని, రకరకాలు యాపులు తెచ్చి అంగన్వాడీలకు పనిభారం పెంచారని ఆరోపించారు.ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సెంటర్లు పర్యవేక్షణ పేరుతో ఫుడ్ కమీషనర్, రాజకీయ నాయకులు, అధికారులు అనేక మంది విజిట్ల పేరుతో అవమానిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేసేంతవరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ, సంధ్య, రజణి,రాంతులసి, పద్మావతి, స్వర్ణ,విజయ,శివకల, తులసి, నాగరత్నమ్మ, రేణుకా ,అనురాధ,భారతి, తదితరులు పాల్గొన్నారు

# వైఎస్ఆర్సిపి విధానాలు ప్రజాస్వామ్యానికి చేటు

## – జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆగ్రహం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అధికార వైఎస్ఆర్సిపి అవలంబిస్తున్న విధానాలు ప్రజాస్వామ్యానికి చేటు అని మదనపల్లి నియోజకవర్గం జనసేన నాయ కులు శ్రీరామ రామాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్టును ఖండిస్తూ పట్టణంలోని బర్మా వీధి జనసేన పార్టీ కార్యాలయం ఎదుట పార్టీ నాయ కులు కార్యకర్తలు కలిసి నిరసన తెలిపారు. అనం తరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు కూడా ఈ రాష్ట్రంలో లేదా అని ప్రశ్నించారు.విశాఖలో జనసేన పి.ఎ.సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ టైకూన్ కూడలి సమస్యపై శాంతియుతంగా నిరసన తెలిపేందుకు బయలు దేరితే ఆయనతోపాటు నాయకులు,వీర మహిళ లను బలవంతంగా అడ్డుకొని అరెస్టులు చేయడం అప్రజాస్వామ్యమని, శాంతియుతంగా, ట్రాఫిక్ లకు అడ్డులేకుండా నిరసన తెలిపితే మీకు వచ్చిన నష్టమేమిటన్నారు.ఒక పక్క పోలీసులకు చెబు తున్నా వినకుండా వైసీపీ కార్యకర్తలా వ్యవహరించారని,విశాఖ ఎంపీ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుకి వాస్తు దోషాలు ఉండటంతో కూడలి క్లోజ్ చేయటం ప్రజలకు ఇబ్బంది పెట్టడం,ప్రజా సమస్యలు తీర్చమంటే నిర్బంధిస్తారా అన్నారు. ప్రభుత్వం తీరు మార్చుకొని యెడల ఎంతటి ఉద్యమానికైనా జనసేన పార్టీ సిద్దమని హెచ్చరిం చారు.చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత,సీనియర్‌నాయకులుదారం హరిప్రసాద్, పట్టణప్రధానకార్యదర్శికిరణ్ కుమార్ రెడ్డి, నాయ కులు,నాయకులుగుమ్మిశెట్టి గోపాలకృష్ణ, రామిశెట్టి నాగరాజు,ధరణి,వినయ్ కుమార్ రెడ్డి,పాల్గున స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు సుప్రీం హర్ష,మహిళా సీనియర్ నాయకురాలు మల్లికా పాల్గొన్నారు.

# దేశ ప్రజల సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోడీ

## సామాజిక అభివృద్ధి అంటే విద్యా, వైద్యం ఉచితం చేయటమే – సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్




**బద్వేలు మేజర్ న్యూస్:** మంగళవారం ఉదయం 11 గంటలకు బద్వేలు స్థానిక సిపిఎం కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదరి జి.చంద్రశేఖర్, బద్వేల్ పట్టణ కమిటీ సభ్యులు పి.చాంద్ బాషా, జి.రాజు తో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు.-ారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూనేడు భారతదేశంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ పరిపాలన కార్పొరేట్లకు దేశ ప్రజల సంపదను దోచుపెడుతోందని ఆరోపించారు. దేశంలో నూటికి 30% ప్రజలు పౌష్టికాహార లోపం తో బాధపడుతున్నారని సామాజిక అభివృద్ధి అంటే విద్యా, వైద్యం ఉచితం చేయడమేనని, అలాంటి చర్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయడం లేదని, వీరు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు బూటకమ న్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అసహనంతో స్పోర్టివ్ పాలిటిక్స్ ను విడిచిపెట్టి కక్షపూరిత రాజకీయాలను అనుసరిస్తోందని వైసిపి రాజకీయ విధానాలలో మార్పు రాకపోతే కర్ణాటకలో బిజెపికి తెలంగాణలో బిఆర్ఎస్ పట్టిన గతే పడుతుందని ఆయన హెచ్చరించారు. దేశంలోనే నూటికి 50 శాతం మంది ప్రజలు పేదలుగా మారటానికి విద్య వైద్యం ఖర్చులే కారణమన్నారు పాలకులు, ఆ రెండు ఎందుకు వ్యాపార పరం చేస్తున్నారని ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రభుత్వాలు కార్పొరేటర్ పక్షమా ప్రజల పక్షమా ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు.కడప జిల్లాలో బీటెక్ రవి అరెస్టు ఉదాంతం కడప సీఐ వైసిపి నాయకుడు మయూర హెూటల్ యజమాని మనుషులు గాడి పొద్దుటూరులో మహిళా ఎస్సై పై వైసీపీ కార్యకర్తల దాడి జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితిని ప్రశ్నార్థకంలోకి నెట్టుతోందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ప్రభుత్వ పెద్దల ఆదేశాలకు ఒదిగిపోతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

# అంగన్వాడీ వర్కర్స్ డిమాండ్లను పరిష్కరించాలి



**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్:** అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల డిమా ండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బి. కొత్తకోట నగర పంచా యతీలో అంగన్వాడీ కార్యకర్తలు నిరవధిక సమ్మె చేపట్టారు. మంగళవారం తంబళ్లపల్లి నియోజకవర్గ పరిధిలోని బి. కొత్తకోట, పెద్దతిప్ప సముద్రం, ములకలచెరువు మండలాల్లో పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్, సమ్మెలో పాల్గొని తమ డిమాండ్లు తీర్చే వరకు నిరవదిక సమ్మె కొనసాగిసా మని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు తెలంగాణ కన్నా ఎక్కువ వేతనాలు పెంచాలని , గ్రాట్యుటీ అమలు , వేతనంలో సగం పెన్షన్, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు, ఎఫ్.ఆర్.ఎస్ రద్దు, సర్వీస్ లో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా, సంక్షేమ పథకాలు అమలు, ఫ్రీ స్కూల్స్ బలోపేతం చేయాలని, తదితర డిమాండ్లతో బి. కొత్తకోట పట్టణంలోని అంగన్వాడి ప్రాజెక్టు ఆఫీస్ వద్ద అంగన్వాడీ సెంటర్లను మూసివేసి సమ్మెను ప్రారంభించారు. ఈ నిరవధిక సమ్మెకు ఏ ఐ టి యు సి నాయకులు సలీం భాష, వేణుగోపాల్ రెడ్డి, రఘునాథ్ లు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి అధ్యక్షురాలు శ్రీ వాణి, సెక్టార్ లీడర్ ఈశ్వరమ్మ, మంగళ, కె. రమాదేవి, అమరావతి, విమల, శారద, చాంద్ బీ, నాగలక్ష్మి, హెల్పర్లు ,మినీ వర్కర్స్, పాల్గొన్నారు.

# మదనపల్లి వాసి నిమ్మనపల్లిలో ఆత్మహత్య



**నిమ్మనపల్లి మేజర్ న్యూస్ :** మదనపల్లి వాసి నిమనపల్లి లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మంగళవారం కలకలం రేపింది. ఘటనకు సంబంధించి నిమ్మనపల్లి ఎస్సై రామకృష్ణ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం, సిటిఎం రోడ్డులోని ఆరోగ్యవరం పోతు పేటకు చెందిన పెద్దిరెడ్డి కుమారుడు చైతన్య కుమార్(36) కు ఏం కష్టం వచ్చిందో ఏమో..? మంగళవారం నిమ్మనపల్లి మండలం లోని కొండయ్య గారి పల్లి వద్దకు చేరుకుని అక్కడ ఓ చెట్టుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని బలవన్మరణం చెందాడు. సమాచారం అందుకున్న నిమనపల్లి ఎస్సై రామకృష్ణ మృతదేహాన్ని పరిశీలించి మృత దేహానికి పంచనామా అనంతరం పోస్టు మార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని ఎస్ఐ చెప్పారు

# అంగన్వాడీలకు కనీస వేతనం 25వేల రూపాయలు ఇవ్వాలి



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** అంగన్వాడీలకు కనీస వేతనం 25వేల రూపా యలు ఇవ్వాలని లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్టు అధ్యక్షురాలు సుకుమారి పేర్కొన్నారు.రాష్ట్ర అంగన్వాడి వర్కర్ హెల్పర్ అసోసియేషన్ పిలుపు మేరకు మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో రామాపురం,లక్కిరెడ్డిపల్లి,గాలివీడు, వీరబల్లి మండలాలకు చెందిన అంగన్వాడీలు నిరవధిక సమ్మె నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలకు తెలంగాణ రాష్ట్రంలో కన్నా అదనంగా వేతనాలు పెంచాలని 2017 లో పెండింగ్లో ఉన్న టి.ఎ,డి.ఏలు వెంటనే విడుదల చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని ఎఫ్ఆర్ఎస్ రద్దు చేసి సర్వీసులో ఉండి మరణించిన వారికి ఉద్యోగం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. హెల్పర్లు మోషన్లకు 50 సంవత్సరాలు వయోపరిమితి పెంచాలని కోరారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగిస్తామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఓబులమ్మ,గౌరవ అధ్యక్షురాలు ప్రభావతి,జిల్లా యూనియన్ కమిటీ మెంబర్ ఫయాజ్,లక్ష్మీదేవి, రుక్మిణి,నాగలక్ష్మి,అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు





# ఏపికి మళ్ళీ జగనన్నే సీఎం కావాలి

## - ప్రజా సంక్షేమమే జగనన్న పాలన లక్ష్యం

**వేంపల్లె మేజర్ న్యూస్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కావాలని, ప్రజలందరూ ఆకాంక్షిస్తున్నట్లు వైకాపా మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక 7వ సచివాలయంలో జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సముచిత స్థానం కల్పిస్తూ.. ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో సిఎం జగన్ పాలన అందిస్తున్నట్లు వివరించారు. కేవలం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు అందిస్తూ.. పేదల పక్షాన నిలబడిన సిఎం జగన్ అందరికీ ఆదర్శమన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలనే కాకుండా చెప్పని అనేక హామీలను అమలు చేశారన్నారు. సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థల ద్వారా పేద ప్రజలకు పాలన పట్ల భరోసా కల్పించారన్నారు. అనంతరం సచివాలయ పరిధిలోని దాదాపు రూ. 26.93 కోట్ల అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన వివరాల బోర్డును వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డి మల్లికార్జునరెడ్డి, ఎంపిటిసి భారతీ, వార్డు సభ్యులు అంజీ, గణేష్, సచివాలయ కన్వీనర్లు, ప్రసాద్, రమేష్, ఎస్సీ కన్వినర్ కమతంరాజా, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

## -బాలాజీ విద్యాసంస్థల అధినేత రవీంద్రనాథ్ రెడ్డి..

**కడప మేజర్ న్యూస్:** జనవరి 7.8 తేదీల్లో కడప నగరం వేదిక జరిగే రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ 9వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని స్థానిక జమ్మలమడుగు పట్టణంలోని బాలాజీ విద్యాసంస్థల అధినేత రవీంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం నాడు కరపత్రం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థిని విద్యార్థులు. నిరుద్యోగులు. మేధావులు విచ్చేసి ఈ రాష్ట్రమహాసభలను జయప్రదం చేయాలన్నారు అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ లో ఉంటూ చదువుతున్న విద్యార్థులు నిత్యం అనేక సమస్యలతోకొట్టుమిట్టాడుతున్నారన్నారు హాస్టల్స్ లో రెగ్యులర్ వార్డెన్స్ లేక ఇన్చార్జిలతో రాష్ట్ర ప్రభుత్వం నెట్టుకొస్తుందని దీంతో విద్యార్థులపై పర్యవేక్షణ కరువై నిత్యం విద్యార్థులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. హాస్టల్స్ లో ఉంటూ చదువుతున్న విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారుకేజీబీవీలో ప్రారంభించిన ఇంటర్ కోర్సులకు అధ్యాపకులను నియమించకుండా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ టీచర్లతో మామ అనిపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తూ ఉందని రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి నిరుద్యోగుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం నిలవాలన్నారు అనేక సమస్యల పైన ఈ మహాసభల్లో చర్చించి విద్యార్థులను కలుపుకొని పోరాటాలకు శ్రీకారం చుడతాం అన్నారుఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నాయకులు హరి. ప్రశాంత్. ప్రమోద్ తదులు పాల్గొన్నారు..



# ఈశ్వరమ్మ కాలనీలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

## - హాజరైన వి.బి.ఎస్.వై జిల్లా నోడల్ అధికారిణి ధనలక్ష్మి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వికసిత్ భారత్ సంకల్ప యాత్రల రథం మంగళవారం మదనపల్లి మండలం,ఈశ్వరమ్మ కాలనీ గ్రామపంచాయతీలో నిర్వహించడం జరిగిందని ఎంపిడిఓ భాను ప్రసాద్ తెలిపారు.ఈ రథానికి విబిఎస్ వై జిల్లా నోడల్ అధికారి ధనలక్ష్మి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాను ప్రసాద్,విస్తరణ అధికారి వెంకట న ు బ్బ య ్య , వ ు ం డ ల స్థా ం ు ు అధికారులు,పంచాయితీ కార్యదర్శి రవీంద్ర నాయక్,గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వాగత కమిటీ చే ఆహ్వానం పలికారు.సర్పంచ్ రెడ్డెమ్మ,ఎంపీటీసీ బష్ రీ మరియు మండలంలోని అన్ని శాఖల అధికారులు,ప్రజలు, ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విబిఎస్ వై జిల్లా నోడల్ అధికారి ధనలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే భారత్ సంకల్ప యాత్ర ప్రధాన ఉద్దేశ్యమన్నారు.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశాన్ని 2047 సంవత్సరానికి ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలపాలనే ఉద్దేశంతో ప్రజలకు ఇచ్చిన సందేశాన్ని,ప్రతిజ్ఞను అందులో పాల్గొన్న అందరూ సంకల్ప ప్రతిజ్ఞ చేశారు.తమ తమ శాఖల ద్వారా కేంద్ర ప్రభుత్వం ఏవిధంగా ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్నదో ఆయా శాఖలకు చెందిన అధికారులు ప్రజలకు వివరించారు.ఉజ్వల పథకం క్రింద గ్యాస్ స్టవ్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న వారికి బహుమతులు అందచేశారు.వైద్య శాఖచే మెడికల్ క్యాంపు,అయుష్మాన్ భారత్ కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది.సతత్ కృషి ఆక్టివిటీలో భాగంగా వ్యవసాయంలో డ్రోన్ ఫ్లై విధానాన్ని రైతులకు ప్రత్యక్షంగా చూపించారు.వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్ డ్రోన్ వినియోగం వలన కలిగే లాభాలను రైతులకు వివరించారు.మై భారత్ వాలంటీర్ రిజిస్ట్రేషనులో భాగంగా గ్రామ వాలంటీర్లకు,యువత ను రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది.

# తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో పై ప్రచారం...

బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట నగర పంచాయతీలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను టిడిపి నాయకులు ప్రచారం చేపట్టారు. మంగళవారం తంబాలపల్లి టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ఆదేశాలతో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఫోల్ కోఆర్డినేటర్, మాజీ సర్పంచ్ కుడుం శ్రీనివాసులు ఆధ్వర్యంలో బి. కొత్తకోట పట్టణంలో టిడిపి మహాశక్తి పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి ప్రవేశపెట్టిన మహాశక్తి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వచ్చే ఎన్నికల్లో టిడిపిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కనకంటి ప్రసాద్, బూత్ కన్వీనర్లు నాగరాజు, హరి, శిల్ప అంజి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

